## పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందజేయండి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 20, అక్టోబర్ 2022 16 పేజీలు



2 లో..

# సరిహద్దుల్లో మావోయిస్టుల అలజడి

ప్రభాతవార్త, ఏజెన్సీ ప్రతినిధి : తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో మావోయిస్టులు అలజడి సృష్టించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఛత్తీస్‌గఢ్ నుంచి గోదావరి దాటి దండకారణ్యంలోకి ప్రవేశించినట్లు సమాచారం. ఇటీవల కాలంలో 15 రోజుల క్రితమే విష జ్వరాలు ప్రబలి వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చిన ఆరుగురు మావోయిస్టులను పోలీసుల పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ సంఘటనతో అగ్రనేతలు పట్టుబడడం సంచలనం అయింది. ఇది జరిగి నెల దాటక ముందే మరికొందరు అగ్రనేతలు సరిహద్దు ప్రాంతానికి వచ్చి సభ నిర్వాహించినట్లు, డివిజన్ కమిటీలతో సమాలోచన చేసినట్లు సమాచారం.

- గోదావరి దాటి ఏజెన్సీ అడవుల్లోకి అగ్రనేతలు
- కొత్తగా రాష్ట్ర కార్యవర్గం కోసం కార్యచరణ రూపకల్పన
- రాష్ట్ర కమిటీలో కార్యదర్శి కోసం ఇద్దరి పేర్లు తెరపైకి

# ఇతర రాష్ట్రాలకు.. తెలంగాణ ధాన్యం

తెలంగాణాలో స్థానిక ధాన్యం ఉత్పత్తుల వ్యవహారం తీవ్ర సంక్షోభానికి దారితీస్తున్నది. 2020-2021 నాటి సరుకే ఇంకా మిల్లింగ్‌కి నోచుకోక పోవడంతో..,తాజా పంటను తమిళనాడు, కర్నాటక తదితర ఇతర రాష్ట్రాలకు పంపి "కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)" పొందాలనే ఆలోచనతో మన సర్కార్ వేగంగా అడుగులు వేస్తుండటం.., రాష్ట్రీయ రైస్ ఇండస్ట్రీ మనుగడే ప్రశ్నార్థకమైంది. తెలంగాణా మిల్లుల యజమానుల సంఘ అగ్ర నాయకులు ఇదే విషయాన్ని వాట్సాఫ్ ఆడియోల ద్వారా ప్రభుత్వాన్ని సున్నితంగా హెచ్చరిస్తున్నారు. ఇప్పుడీ అంశం హాట్‌హాట్‌గా మారింది.

అశ్వారావుపేట-ప్రభాతవార్త

- అధికోత్పత్తులతో వ్యవస్థ అతలాకుతలం
- ఎఫ్‌సిఐకి 1.36లక్షల బియ్యం బకాయిలు
- యూనిట్లలో గుట్టలుగా పేరుకున్న వడ్లబస్తాలు
- 3వేల రైస్ మిల్లులకు సిఎంఆర్ నిలిపివేత



2 లో..



16లో...

## చేపలకు సంబంధించిన సొసైటీలు గిరిజనులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

## ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం

8లో...

ఏజెన్సీలో పర్యటిస్తున్న డీజీపీ మహేందర్ రెడ్డి



## భద్రాద్రి జిల్లా పోలీసుల పనితీరు భేష్

16లో...

-డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి

-మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసుగుప్పలో పర్యటించిన డీజీపీ

## ఇతర రాష్ట్రాలకు తెలంగాణా ధాన్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

1.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈరోజున రాష్ట్రంలోని అనేక మిల్లు ప్రాంగణాల్లో వృధాగా పడి ఉండి ఆ సరుకు పాడైపోతున్నట్లు అధికారికంగానే వెల్లడవుతున్నది. వ్యాసం మొదట్లోనే చెప్పినట్లు ఇది 2020-2021 సంవత్సరపు "ఖరీఫ్" "రబి" ఉత్పత్తి. కనీస మద్దతు ధరని రైతుకి సమకూర్చేందుకు ప్రభుత్వం సేకరించిన ఈ మొత్తాన్ని ప్రాసెస్ చేసి, తద్వారా 1.36లక్షల బియ్యాన్ని ఎఫ్‌సిఐకి అందించాల్సి ఉంది. కానీ ఏడాది గడిచినా రాష్ట్రంలోని 3వేలకు పైగా మిల్లుల్లో 80 శాతం సిఎంఆర్ ముందుకు సాగలేదు. 31.08.2022 కల్లా ఈ సరుకుని సిద్ధం చేయాలి. కాగా ప్రభుత్వం ఈగడువుని మరో నెలరోజులు పొడిగించి, 30.09.2022 దాకా సమయం ఇచ్చింది. ఇందుకోసం కన్స్యూమర్ ఎఫైర్స్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖ వారు జిఓఎంఎస్ నెంబర్: 18 తేది: 20.09.2022 ద్వారా వెసులుబాటు కల్పించినా ఒక్కడుగుకూడా పడలేదు. ఎక్కడి నిల్వలు అక్కడే గుట్టలు గుట్టలుగా పేరుకుని వర్షాలకు బస్తాల లోపలి నుంచి ఆవిర్లు వచ్చేస్తున్నాయని అందోళన పడుతున్నారు. ఈ పర్యవసానాలతో మళ్ళీ 2021-2022 సంవత్సరపు ఉత్పత్తులు సంగతేంటనే ప్రశ్న తలెత్తింది. 65 లక్షల ఎకరాల్లో పండిన తాజా ఉత్పత్తి గణాంకాలు చూస్తే గుండె పగులుతుంది. 1.30కోట్ల టన్నుల నిల్వలు పేరుకుపోయినట్లు ప్రభుత్వమే చెబుతున్నది. పాత సరుకుని ప్రాసెస్ చేసి సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా తాత్సారం చేసిన రైస్ మిల్లులకు, ఈ కొత్త సరుకుని కేటాయించడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నది. కొన్ని మిల్లుల వారు జాబ్‌వర్క్ మెటీరియల్‌ని తమ సొంత ప్రయోజనాలకోసం వాడేసుకున్నారనే అపప్రద కూడా లేకపోలేదు. ఈ పర్యవసానాలతో..,కొత్త నిల్వలను పొరుగురాష్ట్రాల మిల్లులకు పంపేందుకు అన్ని ఏర్పాట్లూ జరిగిపోతున్నాయి.

**గాడి తప్పిన వ్యవస్థ : కోటానుకోట్ల అవినీతి**

ఇలా మిల్లుల్లో పాత సరుకు పేరుకుపోవడానికి వ్యవస్థీకృత అవస్థలే కారణమని అనేకమంది మిల్లర్లు వాపోతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి. అధునాత వరివంగడాలు, సాగునీటి సమృద్ధి వంటి మౌలిక సదుపాయాలు దోహదపడి, అవసరాలకు మించి లక్షలాది టన్నుల ధాన్యం చేతికి అందుతున్నది. దీంతో పెద్దఎత్తున నిల్వలు పేరుకుపోతున్నాయి. సివిల్‌సప్లయిస్ గోదాములన్నీ నిండిపోయి, ఎఫ్‌సిఐ కూడా కలవరపడుతున్నది. పండే పంటకి తగినంతగా ప్రాసెస్ చేయడానికి మనవద్ద మిల్లుల సామర్థ్యం లేదు. దీంతో రైతు ఉత్పత్తులు ఏం చేసుకోవాలో, ఎక్కడ దాచుకోవాలో, ఎలా దాన్ని నిర్వాకం చేయాలో కూడా తెలియని దుస్థితిలో మన వ్యవస్థ తలకిందులవుతున్నది. పైగా ధాన్యం కొనేదేమో రాష్ట్ర ప్రభుత్వం, దాన్ని తీసుకుని తిరిగి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌కి పంపేది కేంద్రం. గరిష్ఠంగా రైతునుంచి కొనే ధాన్యం కిలో రూ.10.., తద్వారా వచ్చే బియ్యాన్ని కిలో రూపాయికి, లేదా ఉచితంగా కూడా అందించేందుకు పథకాలు ఉండనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రైస్‌మిల్లుల వారు నిర్ణీత గడువులోగా ప్రాసెస్ చేసే పరిస్థితి ఉండటంలేదని మిల్లర్ల సంఘాలు గోల పెడుతున్నాయి. పులిమీద పుట్ర మాదిరి తాజా ఉత్పత్తులను మిల్లింగ్ కోసం ఇతర రాష్ట్రాలకు పంపితే..,స్థానిక ఇండస్ట్రీ మనుగడ ఏమిటని నిలదీస్తున్నారు. సివిల్‌సప్లయిస్ వారి నిబంధనల ప్రకారం 0నుంచి8, 8నుంచి40 కిలోమీటర్ల దూరం వరకూ మాత్రమే రవాణా చార్జీలను ప్రభుత్వం చెల్లిస్తుందని, అంతేకాకుండా సుదూర రవాణాలో ఇంకా మరెన్నో అవస్థలు పడాల్సి వస్తుందని, ఈ చర్యల వల్ల పౌరసరఫరా శాఖకు భారీ నష్టం తప్పదనే ఆందోళన నెలకొన్నది. మొత్తంమీద దాన్యం సేకరణ, మిల్లింగ్, నిల్వలు, పౌరసరఫరా, ఈ వ్యవస్థ నిర్వీర్యమైపోతున్నదనే అంటున్నారు. మధ్యలో పిడిఎస్ బియ్యం అవినీతికి పరాకాష్టగా తయారయ్యాయి. అనేక మిల్లుల్లో వీటిని నూకలుగా ఆడేసి, ఇతర దేశాలకు కూడా రవాణా చేస్తుండటం వ్యవస్థ దిగజారుడుతనానికి నిలువెత్తు నిదర్శనం.

## సరిహద్దుల్లో మావోయిస్టుల అలజడి

**(మొదటి పేజీ తరువాయి..)**

అంతే కాకుండా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన యాపా నారాయణ అలియాస్ హరిభూషన్ మృతి చెందిన విషయం తెలిసిందే. హరిభూషన్ స్థానం ఖాళీగా ఉండటంతో భర్తీ చేసేందుకు ఆరునెలల కాలంగా అగ్రనేతలు కసరత్తు చేస్తున్నారు. ఆ స్థానం భర్తీ చేసేందుకు డివిజన్ కమిటీలతో చర్చలు జరిపినట్లు తెలిసింది. అంతే కాకుండా ఎరుపు రంగు రెడిమేడ్ స్థూపాన్ని రూపొందించి నివాళులు అర్పించినట్లు సమాచారం. రాష్ట్ర బాధ్యతలను ఎవరికి కట్టబెట్టాలనేది సందిగ్ధంలో ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా రాష్ట్ర కార్యదర్శి కోసం రాష్ట్ర చీఫ్‌గా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్, మరొక వ్యక్తి కూడా తెరపైకి వచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలో దండకారణ్యంలో అగ్రనేతలు సమావేశమైనట్లు తెలవడంతో ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలు ఉలిక్కిపడ్డాయి. ఒకవైపు పోలీసులు, రాష్ట్ర బాస్‌లు పర్యటిస్తుండగా.. మరోవైపు మావోయిస్టు అగ్రనేతలు అడవుల్లోకి ప్రవేశించడం అలజడి రేపింది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాద్దాం
### ప్రిన్సిపల్ భగద్షీత

**ఏటూరు నాగారం,అక్టోబరన 19,ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగద్షీత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినీ, విద్యార్థులు , కళాశాల అధ్యాపక బృంధం సంయుక్తంగా కళాశాల ఆవరణలో మరియు రైతు వేధిక, సీమీప అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను స్వీకరించి గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందుల వెంకటేష్, అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, పవణ్ రాజ్,, అనీల్ కమార్, వెంకటేశ్వర్లు, భిక్షం, శంకర్, నరేష్, ఉపేందర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెత్తను వేరు చేయడంలో నగర వాసుల భాగస్వామ్యం

### సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ...
### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీడీఎంఏ

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



తడి పొడి చెత్తను వేరు చేయడంలో నగర వాసులను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. బుధవారం రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమీషనర్‌లు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ టీఎస్ బీపాస్‌లో 110 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ బస్తీ దవఖానాల ఏర్పాటు, వైకుంఠధామాలు, నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, మోడల్ ధోబీ ఘాట్ల ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో చెత్తను వేరుచేసి అందచేయడంలో నగరవాసులు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని, మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో చెత్తను వేరు చేయడంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పిల్లల్లో అవగాహణ కలిగించడానికి డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, పాఠశాల గోడలపై చెత్తను వేరు చేసి అందించే పెయింటింగ్‌లను వేయించాలని, నగరంలోని పాఠశాల స్థాయి పిల్లలు, డాక్టర్లు, ఇంజనీర్లచే తడి, పొడి చెత్తకు సంబంధించి షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించి సూచించిన సైట్‌లో పొందుపర్చాలని, హరితహా ్ంకు సంబంధించి ఇప్పటినుంచే మొక్కలు పెంచడంలో భాగంగా నర్సరీలలో మట్టిని, వివిధ పరిమాణాల్లో కవర్లను సేకరించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఉప కమీషనర్‌లు అనిసుర్ రషీద్, శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ డీసీపీ ప్రకాష్ రెడ్డి, డీఎంసీలు రజిత రాణి, రేణుక పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రొడ్డు మరమ్మతు

**నెల్లికుదురు,అక్టోబర్ 19,ప్రభాతవార్త**

మండలంలోని కాచికల్ నుండి ఎర్రబెల్లిగూడెం రొడ్డువరకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు గ్రానైట్ వారి సహాకారంతో ప్రజల సౌకర్యం కొసం రొడ్డు మరమత్తు పనులు చేపట్టినట్లు ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసి,మండల ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...కాచికల్ నుండి ఎర్రబెల్లిగూడెం రొడ్డువరకు రోడ్డు పరిస్థితి అద్వానంగా ఉండటంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా తక్షణమే స్పందించిన ఎమ్మెలే ్య సూచనల మేరకు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలత్తెకుండ మిడ్‌డెస్టు గ్రానైట్ సహాకారంతో దాదాపు 5కిలోమిటర్ల రోడ్డుకు మరమత్తులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించిన స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరాస ఎర్రబెల్లిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు భూముల శ్రీనివాస్,గ్రానైట్ మేనేజర్ అశోక్‌నంద్రు,అసిస్టెంట్ మేనేజర్ నిఖిల్,తోపాటు సింహాద్రీ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయి

**గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:**

క్రీఢలు క్రీఢాకారులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక స్నేహభావం పెరగడానికి మరింత దోహదపడుతాయని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ ఈ.రాము, ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బుధవారం ఎస్సై బాణోత్ వెంకన్న ఆధ్వర్యంలో మండల పరిధిలో మర్రిగూడెంలోని మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రారంభించారు. ఈసందర భ్ంగా క్రీఢాకారుల పరిచయం, జడ్పిటిసి క్రీఢాకారులతో కబడ్డీ ఆటలను ఆడీ ప్రోత్సహించారు. మండల, గ్రామీణ స్థాయి క్రీఢలలో పాల్గొని తమ క్రీఢా నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీఢాపోటీలలో ఉత్సాహంగా క్రీఢాకారులు పాల్గొనడం అభినందించారు. యువత చదువుతో పాటు క్రీఢలపై శ్రద్ధచూపాలన్నారు. యువత స్మార్ట్‌ఫోన్ మోజులో పడిపోతు భవిష్యత్ లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేస్తు జీవితాన్ని అంధకారంలోకి నెట్టబడుతున్నారని అన్నారు. క్రీఢలు మానసిక ఉల్లాసంతో పాటు శరీరదారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. గెలుపొందిన టీంలకు బహుమతులు ప్రధానం చేయడమే కాక జిల్లా స్థాయి క్రీఢలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్సై అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాళోత్ శాంతికుమార్, ఆలయ కమిటి ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్ తెలంగాణ యాదవమహాసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు, మల్లిబాబు, భూక్య రాంసింగ్, రాజు, చంటి, పోలీస్‌సిబ్బంది, పిఈటిలు, క్రీఢాకారులు, తదితరులున్నారు.



## కేయూలో ప్రీ రిపబ్లిక్‌డే ఎంపికలు..

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

కేయూ ప్రాంగణంలో ప్రీ రిపబ్లిక్‌డే ఎంపికలు జరిగినట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని మొత్తం 11జిల్లాల నుంచి 150మంఇ వాలంటీర్లు పాల్గొనగా ముగ్గురు మహాళల వాలంటీర్లు, ముగ్గురు పురుష వాలంటీర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు నవంబర్‌లో గుజరాత్ రాష్ట్రంలో జరుగు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణ, యూత్ ఆఫీసర్ సంజయ్, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దూరవిద్య డిగ్రీ పరీక్షలో 13మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో ఏడుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో కాగజ్‌నగర్‌లో ముగ్గురు, నల్గొండలో ఒకరు, మహిళా కళాశాల సుబేదారిలో ముగ్గురు, భూపాలపల్లిలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# పోడుభూముల సర్వేను పరిశీలించిన కోరం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీవో నెం.140ను పకడ్బందీగా అమలు పరిచేందుకు ఏర్పాటు చేసిన పీఆర్సీ కమిటీలకు సంబందించి మండలంలోని మిట్టపల్లిలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని జిల్లా జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య బుధవారం పరిశీలించారు. పోడు భూముల సర్వే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించి అధికారులనుంచి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేపల్లిల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య లబ్ధిదారులకు చేవపిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీపై చేపపిల్లలను ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి రాష్ట్ర సభ్యులు పులిగళ్ల మాధవరావు, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వర్‌రావు, వైస్ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, సర్పంచులు వీరభద్రం, కృష్ణ, ఆత్మకమిటీ ఛైర్మన్ బావుసింగ్, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, మడుగు సాంబమూర్తి, ఊరుగొండ ధనుంజయ్, గుగులోత్ నాగార్జున, కుంట రాజు, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల ఆధ్వర్యంలో మహాశక్తి సేవ సంస్థ ఏర్పాటు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి భూనిర్వాసితుల ఆధ్వర్యంలో మహాశక్తి స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు మాలోత్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘానికి తనను అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. సింగరేణిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం, శాశ్వత ఉద్యోగాలు కల్పించడానికి 8 ఏళ్లు సింగరేణి యాజమాన్యంతో పోరాడి 400 మంది భూనిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇల్లెందు కోయగూడెంకు చెందిన సింగరేణి భూనిర్వాసిత కమిటీ మహాశక్తి ఆర్గనైజేషన్ అనేక స్వచ్ఛంద సంస్థను స్థాపించిందని ఈ సంస్థకు అధ్యక్షుడిగా మాలోత్ దిలీప్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా ఇర్పా నరేశ్, జనరల్ సెక్రటరీగా సంతోష్ పాసీ, ట్రేజరర్‌గా మహేశ్‌కోరి, జాయింట్ సెక్రటరీగా బండి రమేశ్, భూక్య సిందూప్రయ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సంఘం సింగరేణి భూ నిర్వాసితుల సమస్యలపైనే కాకుండా దేశంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యలపైనా పోరాడుతుందని స్పష్టం చేశారు.

# మాదిగల అలాయ్ బలాయ్‌ను జయప్రదం చేయండి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఈ నెల 30న హైదరాబాద్‌లో జరిగే మాదిగల అలాయ్ బలాయ్‌ను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, నియోజకవర్గ ఇంఛార్జీ ముత్యాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డులో సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మాదిగలకు 12శాతం రిజర్వేషన్, వచ్చే ఎన్నికల్లో మాదిగలకు 14 అసెంబ్లీ అసెంబ్లీ స్థానాలకు ప్రకటించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అందులో బాగంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పిడమరి రవి పిలుపు మేరకు ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో జరిగే అలాయ్ బలాయ్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెండేటి రాజలింగు, ఇసుకల వెకన్న, రవి, దీప్తి, స్రవంతి, జ్యోతి, అమృత, మాధవి, మైసమ్మ, యాదమ్మ, అమల, జైరాజ్, జుబ్బారావు, పాల్గొన్నారు.

## దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**బోనకల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తేజావత్ కవిత బుధవారం తెలిపారు. గ్రామంలో తరచు జరుగుతున్న పొలంలో ఉన్న మోటర్లు దొంగతనాలు, పంటలు నాశనం, చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రజలు ఏలా ఉండాలి....? అనే అంశాలపై బుధవారం గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న పలు రకాల సంఘటనలపై రైతులు, గ్రామస్తులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ,గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం వల్ల ఇటువంటి దొంగలను త్వరితగతిన పట్టుకోవచ్చని అన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ,గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వారి వివరాలు తీసుకోవాలని అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరగాళ్ళు పోన్ చేసి మీ సెల్ పోన్‌లో మీకు మేము ఓటీపీ నెంబర్ వచ్చిందని అది చెప్తె మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని మాయమాటలు చెఇప్ప మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులను కాజేస్తున్నారని, అటువంటి వారికి మీ సీక్రెట్ నెంబర్లు చెప్పవద్దన్నారు. గ్రామంలో మోటర్ల దొంగతనాలు ,మిర్చి పంటను నాశనం చేయటానికి పాల్పడుతున్న వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొండపు వేణు, ఉప సర్పంచ్ కొమ్మినేని నాగేశ్వరరావు, ఏఎస్ఐ నాగరాజు, గుడిపూడి వెంకటేశ్వరరావు, గుడిపూడి రామకృష్ణ, బందం ఉప్పలయ్య, గుడిపూడి శ్రీనివాసరావు, మామిళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం



**తిరుమలాయపాలెం,అక్టోబర్ 19, ప్రభాతవార్త :** మునుగోడు మండలం దుబ్బకాల్వ గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి పాలవాయి స్రవంతి గెలుపు నల్లేరు మీద నడకే అని ఆమె గెలుపు ఎవ్వరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో రఘురాంరెడ్డి, బచ్చోడు ఎంపీటీసీ పాపనాయక్, జల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్, పైనంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్సూర్ సుధాకర్, భద్రు, లింగయ్య, నరేష్, పత్తి నాగేశ్వరరావు, జి మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## బీసీల సింహగర్జన ర్యాలీ విజయవంతం

**ముదిగొండ,అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ముదిగొండలోని బుధవారం ఏర్పాటు చేసిన బీసీల సింహగర్జన ర్యాలీ మండల బీసీ అద్యక్షులు పల్లపాటి కృష్ణ అద్యక్షతన నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఓబీసీ జిల్లా అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల అద్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు బీసీలకు జరిగే అన్యాయం గురించి వివరించారు గొల్ల కులములకు గొర్రెలకు బదులుగా డైరెక్టగా తమ ఖాతాలలో డబ్బు వేయాలని మండల పశు వైద్య అధికారికి, బీసీలకు బీసీ బందు ఇవ్వాలని మండల రెవిన్యూ అధికారికి వినతిపత్రం ఇచ్చామని జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి దేవేంద్రం, రమేష్, బిక్షం, వెంకటప్పయ్య, అజయ్, కన్నయ్య, దర్మానాయక్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నున్నా వరమ్మకు డాక్టర్ మట్టా నివాళి



**తల్లాడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త** మండలంలోని తెలంగారం గ్రామానికి చెందిన నున్నా వరమ్మ (76) మంగళవారం రాత్రి ఇంటి వద్ద మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వరమ్మ మృతి సమాచారం తెలిసిన పలువురు నాయకులు బుధవారం ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించిన నివాళిలు అర్పించి కుమారుడు ప్రతీప్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కొమ్మినేని ప్రభాకర్‌రావు, కొమ్మినేని విద్యాసాగర్, కొమ్మినేని ప్రసాదరావు, నారాయణవరపు శ్రీనివాస్, దొడ్డా శ్రీనివాస్,తూము నరసింహారావు, వెంకటేశ్వరరావు, బుక్కయ్య, మోతుకూరు శ్రీనివాసరావు, కేతినేని చలపతిరావు, నున్నా తారక రామారావు, నున్నా శ్రీను, ఏనుగు సత్యంబాబు, బత్తుల రాము, ఆళ్లకుంట నరసింహారావు, యనమల రాము తదితరులు పాల్గొన్నారు.

## లాలయ్యకు జైపాల్ నివాళులు



**వైరా,అక్టోబర్19,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 16వ వార్డు నందు నివాసం ఉంటున్న రేగళ్ళ లాలయ్య దశదిన కర్మకు వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్ హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 16,17 వార్డు కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఏదునూరి మోతయ్య, తెరాస నాయకులు ఏదునూరి శ్రీను, జాని, విఆర్ఏ ఏదునూరి శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యావిధానంతో ప్రభుత్వ విద్యను నీరుగారుస్తున్నాయని ప్రయివేటు శక్తులకు ఊడిగం చేస్తున్నాయని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాంబ అన్నారు. ముకుందాపురంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాలయాల్లో సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ప్రయివేటు విద్యాలయాలను, యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ విద్యార్ధులను ర్యాంకులు, ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. విద్యారంగంలో పాలకులు తీసుకోస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సం ఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ్, పార్థ, కిరణ్, ప్రభాకర్, సింధూ తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతంగా ముగిసిన గిరిజన గురుకుల జోనల్ క్రీడలు

-విజేతలకు బహుమతుల ప్రధానం

భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త: భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఖమ్మం నల్గొండ జిల్లా స్థాయి జోనల్ పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిసాయి. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల బాలికలు సాధించారు. అండర్ 14 విభాగంలో గేమ్స్, అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌ను భద్రాచలం గిరిజన గురుకులం, అండర్ 17 విభాగంలో గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను కొండమల్లేపల్లి నల్గొండ జిల్లా సాధించింది. అండర్ 17 అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను భద్రాచలం



గిరిజన గురుకులం సాధించింది. అండర్ 19 గేమ్స్, అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను అంకంపాలెం గిరిజన గురుకులం సాధించింది. అథ్లెటిక్స్ విభాగంలో అండర్ 14 ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్‌ను పి.ఇందు భద్రాచలం గిరిజన గురుకులం విద్యార్థిని సాధించగా, అండర్ 17 విభాగంలో అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌ను టి.శ్రీతేజ భద్రాచలం గిరిజన గురుకులం పొందింది. అండర్ 19 అథ్లెటిక్స్ విభాగంలో ఇండివిజువల్ ఛాంపియన్షిప్‌ను దామరచర్ల విద్యార్థిని ఆర్.కళావతి సాధించింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో గిరిజన గురుకుల సొసైటీ ఓఎస్‌డి జగదీశ్వర్ రెడ్డి, భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్, ఇన్చార్జ్ ఆర్‌సిఓ డేవిడ్ రాజ్, ఐటీడీఏ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు రత్నకుమారి, అరుణకుమారి, పద్మావతి, కవిత, గేమ్స్ కోఆర్డినేటర్ మాధవి, కళాశాల అధ్యాపకులు, టీచర్స్, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ అల్లవెన్స్ ఇవ్వాలి

-టిఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు

చర్ల, ప్రభాతవార్త :



బుధవారం రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మండలంలో గల కొన్ని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. దీంట్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల కోసం జరిగే పోరాటాల్లో పాల్గొనాలని కోరారు. అలాగే విద్యారంగ సమస్యలు పూర్తిగా పుస్తకాలు, బట్టలు అందించాలని, సింగిల్ టీచర్స్ ఉన్న పాఠశాలల్లో నైనా విద్యా వాలంటీర్లును నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు పాఠశాలను సందర్శించేటప్పుడు ఉపాధ్యాయులకు సరైన అవగాహన, సూచనలు ఇవ్వాలి, తప్ప అగౌరవపరచవద్దని కోరారు. చర్ల మండలానికి రెగ్యులర్ ఎంఈఓను నియమించాలని అధికారులను డిమాండ్ చేశారున. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి.మురళీ మోహన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కాక రాంబాబు, వుయిక బాలకృష్ణ, ఏ.శ్రీనివాసరావు, పివి.రమణ, సిహెచ్.హిమగిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

-పోడు భూములకు హక్కు పత్రాలు

ఇచ్చే వరకు పోరాడుతాం

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

సారపాక, ప్రభాతవార్త: ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, జిల్లా అధ్యక్షులు రేపాకుల శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బూర్గంపహాడ్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఆరవ మహాసభ ఎస్కే అబీదా అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో వారు మాట్లాడుతూ మండలంలో ఇంటి స్థలం లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ షాపుల ద్వారా కేరళ ప్రభుత్వం ఇచ్చినట్లు 14 రకాల సరుకుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు లేని పేదలందరికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. గత సంవత్సరం పేదల నుంచి లాక్కున్న పోడు భూములు సాగు చేసిన వారికి ఇచ్చి సర్వే చేయాలని కోరారు. అటవీ హక్కుల



చట్టం ప్రకారం 2005 సంవత్సరం నాటికి సాగులో ఉన్న పోడు భూములలో మొక్కలు పెట్టడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోడు సర్వే వక్రపుందిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. మండల కార్యదర్శి బయ్య రాము, నిమ్మల అప్పారావు, వహీదా, పాపినేని సరోజన, బర్ల తిరపతియ్య, మిడియం శ్రీను, కొలారి నాగమణి, బాదం వెంకటమ్మ, బత్తుల పద్మ, మడకం సైదమ్మ పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు వెంటనే చెల్లించాలి

-సెర్ఫ్ డీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బకాయిలు పడిన ద్వాక్రా సంఘాలు బ్యాంకు రుణాలను వెంటనే చెల్లించాలని బ్యాంకు లింకేజీ సెర్ఫ్ డీపీయం ఎం.రమాకాంత ద్వాక్రా సంఘ మహిళలకు తెలిపారు. మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద సెర్ఫ్ ఆధ్వర్యంలో బకాయిలు పడిన ద్వాక్రా సంఘాలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సెర్ఫ్ డీపీయం ఎం.రమాకాంత పాల్గొని మాట్లాడుతూ .. బకాయిలు పడ్డ ద్వాక్రా సంఘాలు, వెంటనే తమ బకాయిలను చెల్లించి మరలా బ్యాంకు లింకేజీలు పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ మండల ఏపీయం ఎం.హేమంతిని, డీఎంజీ గిరిబాబు, సీసీ కోటేశ్వరరావు, పలువురు వివోఏలు, నర్సాపురం ఏపీజీవీబీ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు లబ్దిదారులకు అడ్వైజరీ మెమోరాండం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా దుమ్ముగూడెం మండలంలో దళితబంధు పథకంలో ఎంపికైన ముగ్గురు లబ్దిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముత్యం, దుమ్ముగూడెం ఎంపిపి చేతులమీదుగా ముగ్గురు లబ్దిదారులకు అడ్వైజరీ మెమోరాండంను బుధవారం అందజేశారు. మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన పొడుచూరి వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం గ్రామపంచాయతీకి



చెందిన కొరె రవికుమార్, తూరుబాక గ్రామపంచాయతీకి చెందిన జిల్లా సురేష్‌లకు ఒక్కొక్కరికి దళిత బంధు పథకంలో జేసీబీ కొనుగోలు నిమిత్తం రూ.9.90లక్షల ఫెమెండ్ అడ్వైజరీ మెమోరాండంను అందించారు. ఈ కార్య క్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, టైపిస్టు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలి

-5 గంటల పాటు బూర్గంపహాడ్

ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

-బూర్గంపహాడ్‌లో న్యూడెమాక్రసీ

భారీ ప్రదర్శన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: సర్వే నెంబర్ 10లో 6600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ప్రభుత్వ అధికారులు తక్షణమే ఆ భూమిలో గోదావరి ముంపు బాధితులకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బూర్గంపహాడ్ సిపిఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ప్రదర్శన, తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించి 4 గంటల ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శివకుమార్‌కి వినతిపత్రం ఇచ్చారు. డిప్యూటీ తహసిల్దార్ శివకుమార్ మాట్లాడుతూ..



తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి సర్వే నెంబర్ 10 భూమి సర్వే చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోర రవి మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 10లో ఉన్న ప్రభుత్వ భూమిన 6600 ఎకరాలు ఫారెస్ట్‌లో కలుపుకున్నారని, వెంటనే రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమిని వెలికి తీసి, గోదావరి వరద ముంపు బాధితులకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద ముంపు బాధితులు ఇక ఎంత మాత్రం కాలనీలలో నివసించలేక శాశ్వత పరిష్కారం కోసం గత రెండు నెలలకు పైగా అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ, ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ కనీసం భూసేకరణ ప్రయత్నాలు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూములు సర్వే నిర్వహించి, వరద బాధితులకు స్థలాలు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, లేనియెడల ఫారెస్ట్‌లో కలిపిన ప్రభుత్వ భూముల్లో ప్రజలే నివాసాలు ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు మణుగూరు ఏరియా కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కుంజ కృష్ణ, జక్కుల రాంబాబు, వైయస్ రెడ్డి, వీరమళ్ల ఉమ, సత్యనారాయణ, బట్టు రవి, ఆర్.లక్ష్మీ, అనంతలక్ష్మి, ముంతాజ్, మీనాక్షి, అలివేలు, చిన్నమ్మాయి, పాషా, రఫీ, మనోజ్, నరేష్; దుర్గారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం పశువుల సంతలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**కామేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొమ్మినేపల్లి నరగామ పంచాయితీ పరిధిలోని పండితాపురం కృష్ణప్రసాద్ పశువుల సంతను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కాలినడకన సంతలో కలియతిరిగారు. దుకాణ సముదాయాలను పరిశీలించారు. సంత నిర్వహణ, అభివృద్ధి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. సంతలో పరిశుభ్రతకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. షెడ్ల నిరానమణ పనులను వేగవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సంత వెలుపల, రహాదారిపై దుకాణాలను ఏర్పాటు చేసి నిర్వహించవద్దని



అన్నారు. సంస్థ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఇంజం వెంకటప్పయ్య, జిల్లా పంచాయితీ అధికారి హరిప్రసాద్, డీఎల్పీవో రావూరి పుల్లారావు, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహాశీల్దార్ జి కృష్ణ, ఎంపివోజీవీఎస్ సర్పంచ్ మూడ్ దుర్గజ్యోతి, మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, పంచాయితీ



కార్యదర్శి సీతారాములు, సీఐ ఆరిఫ్‌అలీఖాన్, ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, గ్రామ పెద్దలు యలమద్ది అప్పారావు, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబునాయక్, లక్ష్మ, కిషన్, మిషన్ భగీరథ లైన్‌మ్యాన్ బత్తుల మల్లయ్య, దాకాణదారులు, వ్యాపారులు, గ్రామస్తులు, సంస్థ నిర్వహకులు, అభివృదినద కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పీహెచ్‌సీని సందర్శించిన డా॥ రాంబాబు



**బోనకల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

బోనకల్ మండల పరిధిలోని పీహెచ్‌సీని జిల్లా ఉపవైద్యాధికారి రాంబాబు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని అన్ని విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అన్ని ప్రోగ్రాంలపై సమీక్ష నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డా॥ శ్రీకాంత్‌తో కలిసి సమీక్షించారు. గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ హాస్పిటల్‌నసలోనే కాన్పులు ఎక్కువ అయ్యే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 21 నుండి 22 వరకు 3రోజులు బోధకాలు (ఫైలేరియా) నివారణ కార్యక్రమంలో 2 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి 3 రకాల మాత్రలు ఆల్ బెండబోలు డీఈసి, ఐవర్‌మెటోసిన్ మాత్రలు వయస్సుల వారీగా భోజనం లేదా టిఫిన్ అనంతం వేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్, వాలంటీర్స్ ప్రతి 250 జనాభాలో ఒకరు చొప్పున ఇంటింటికి వెళ్ళి మందులు వేయించి ఇంటి తలుపుపై మార్కింగ్ చేస్తారు. స్దానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని వైద్యాధికారి డా॥ శ్రీకాంత్ తెలిపారు. ఈ సమావేశంలో పల్లె దవఖాన డా॥ సీహెచ్‌వో పి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ ఎం దానయ్య, పి రాజ్యలక్ష్మి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రతకు సహకరించాలి

**కామేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**



పచ్చదనం–పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కామేపల్లి సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్ బుధవారం కోరారు. కామేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లడం జరిగిందన్నారు. పెద్ద లచ్చతండా, గోపాలపురం పరిసర ప్రాంతాల్లో డోజర్‌తో రహదారులకు ఇరువైపులా, జనావాస ప్రాంతాలను పరిశుభ్రం చేసినట్లు తెలిపారు. అదే విధంగా కామేపల్లి క్రాస్ రోడ్డు సొసైటీ కార్యాలయం వదనద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆయా కార్యక్రమాలను పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.

## పంటల నమోదు పరిశీలించిన జిల్లా



## వ్యసాయ అధికారి అభిమన్యుడు

**కరకగూడెం,ప్రభాతవార్త:**

రైతుల పంటలల్లో వచ్చే తెగుళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు.బుధవారం కరకగూడెం మండలంలోని సమత్ భట్టుపల్లి రెవిన్యూ పరిధిలోని వెంకటాపురం గ్రామలంలో అభిమన్యుడు,పినపాక మండలం జానం పేట రెవిన్యూ పరిధిలోని అమరారం గ్రామంలో మణుగూరు వ్యవసాయ

సహాయ సంచాలకులు తాతారావు రైతుల వ్యవసాయ క్షేత్రాలలో పంటల నమోదు ప్రక్రియను బుధవారం పరిశీలించారు.అనంతరం జిల్లా అధికారి అభిమన్యుడు,మణుగూరు వ్యవసాయ సహయ సంచాలకులు తాతారావు మాట్లాడుతూ..రైతులు అందరు తప్పని సరిగా పంటలు అన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.ఎల్లప్పుడు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని,పంటకు చీడ పీడలు సోకితే అధికారుల సలహాలు తీసుకొని, సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు.పంట పొలాల నమోదు ప్రక్రియను పరిశీలించి రైతులందరు త్వరగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.పంటలు నమోదు చేసుకోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వము ద్వారా అధికంగా ఎరువులు మండలానికి అందే అవకాశం ఉందని,అదే విదంగా ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడి పథకాలను రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మండల వ్యవసాయ విస్తరణ అదికారులు రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ,రైతుల పంటల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించాల్సిందిగా అధికారలుకు సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు వెంట పినపాక,కరకగూడెం మండలాల ఏవో వెంకటేశ్వర్లు,ఏఈఓలు ప్రశాంత్,అనిల్ కుమార్,వ్యవసాయ సాహాయ సంచాలకులు తాతారావు వెంట ఏఈఓలు కొమరం

## పోడు సర్వే జరిపి హక్కు పత్రాలు ఇవ్వండి

**కామేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**



అనేక ఏళ్ళుగా పోడు భూములు ఆసగు చేసుకుంటూ ప్రభుత్వ, ఫారెస్ట్ అధికారుల నిర్బంధాలను ఎదిరించి పోరాడి అట్టి భూములను రక్షించుకున్నామని ధరఖాసునత చేసుకున్న గిరిజన, గిరిజనేతర పేదలందరికి సర్వే జరిపి హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఎం, ప్రజా సంఘాల ఆద్వర్యంలో బుధవారం కామేపల్లి మండలం పండితాపురం సంత సందర్శనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు, జిల్లా మండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు బుధవారం లిఖితపూర్వకంగా విన్నవించారు. ఊట్కూరు బీట్ పరిధిలోని ఎర్రబోడు, కోయగుంపు, మాణిక్యరం, గుడితండా, వడ్డెర గుంపు గ్రామలకు చెందిన పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూమిలో అటవీ శాఖ సిబ్బంది మొక్కలు నాటి ప్లాంటేషన్ ఏర్పాటు చేశారని భూమికిబదులుగా వేరే చోట భూమి చూపిస్తామని హామీ ఇప్పటివరకు ప్రత్యామ్నాయం చూపించలేదని, సంబంధిత సాగుదారులు దరఖాస్తులు చేసుకొని ఉన్నారని ఆ భూమి సర్వే జరిపి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. పోడు భూమి జీవనాధారంగా ఉన్న నేపథ్యంలో న్యాయం చేయాలని కామేపల్లి మండల పరిధిలోని కెప్టెన్ బంజర, హరిచంద్రపురం, ముచ్చర్ల, మద్దులపల్లి తదితర గ్రామాల సమస్యలను వివరించారు. స్పందించిన కలెక్టర్ ధరఖాసునత చేసుకున్న సాగు దారుల అందరి భూమిని సర్వే జరిపిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌కు విన్నవించిన వారిలో జిల్లా రైతు సంఘం నాయకులు దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, కారేపల్లి , కామేపల్లి, మండల కార్యదర్శి కె నరేంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, వజ్జా రామారావు, భూక్యా రమేష్, కల్తీ భద్రయ్య, కనికరపు లక్ష్మీనారాయణ, సాగు రైతులు పాల్గొన్నారు.

### వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మిర్చి పంటలు పరిహారం చెల్లించాలి

**కామేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**




ముచ్చర్ల గ్రామంలో న్యూడెమోక్రసీ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, డివిజన్ కోలా సురేష్‌లు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల రైతాంగం వేసిన పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిని ఎర్రబడి పోయాయని అన్నారు. అధిక తేమ శాతం, చీడపీడల కారణంగా ఎకరానికి 30 నుండి 40వేలు కూడా రాని పరిస్దితి ఉందన్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించి బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ కామేపల్లి, ఏన్కూరు సబ్ డివిజన్ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, కోలా అప్పారావు, సిరిపురపు సూర్యం, ఆంగోతు లాలు, గుగులోతు బీంసింగ్, సోమనబోయ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్య పనులు

**కామేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ జాయ్ లూసీ ఆద్వర్యంలో హైస్కూల్‌లో పారిశుద్ధ్య పనులు బుధవారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో సైడ్ కాల్వలు తీయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టును పకడ్బందీగా అమలుపరచాలి

### -జిల్లా అకడామిక్ కో.ఆర్డినేటర్ నాగరాజశేఖర్



**చర్ల, ప్రభాతవార్త :**

మండలంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు పరచాలని జిల్లా అకడమిక్ కో.ఆర్డినేటర్ నాగరాజశేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు. తొలిమెట్టు అమలు పర్యవేక్షణకు మండల విద్యాధికారి యుంకీలాల్‌తో కలిసి ఎర్రబోరు, కుర్నపల్లి, బోదనెల్లి, జంగాలపల్లి పాఠశాలలను సందర్శించారు. జంగాలపల్లి పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు వారు సమాధానాలు చెప్పిన తీరుతో సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలను అద్భుతంగా తీర్చిదిద్దిన అక్కడి ప్రధానోపాధ్యాయుని మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎర్రబోరు పాఠశాలలో ఉపాధ్యాయులు వీరన్న అనధికారిక గైర్హాజరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి, సదరు ఉపాధ్యాయునిపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారికి సూచించారు. కుర్నపల్లి, బోదనెల్లి పాఠశాలలలో పిల్లల సామర్థ్యాలను పరిశీలించి, సామర్థ్యాల సాధనలో మరికొంచెం శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ .. ప్రతి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుని వద్ద జిల్లా కలెక్టర్ సూచన మేరకు అందించబడిన 15 రోజుల షెడ్యూల్డ్ తప్పనిసరిగా ఉండాలని, అలాగే ఈ షెడ్యూలును తప్పనిసరిగా అమలు పరచాలని సూచించారు. ఇంతేకాక ప్రతి తరగతి గదిలో అభ్యసన ఫలితాలు సూచించేదారులు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రభుత్వం పిల్లల ప్రగతి నమోదుకై అభివృద్ధి చేసిన స్టూడెంట్ లెర్నింగ్ ట్రాకింగ్ మొబైల్ మ్యాప్‌ను తప్పనిసరిగా తమ తమ మొబైల్‌లలో ఇన్స్టాల్ చేసుకుని, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలకు సంబంధించిన ప్రగతిని ఈ నెల 22వ తేదీలోపు, అక్టోబర్ నెల ప్రగతిని ఈ నెల 28వ తేదీలోపు నమోదు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో సీఆర్‌పీ రాజశేఖర్ పాల్గొన్నారు.




## హైస్కూల్‌లో మన ఊరు - మనబడి పనులు ప్రారంభం

*చంద్రుగొండ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని చంద్రుగొండ హైస్కూల్‌లో మన ఊరు - మనబడి పనులు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పనుల్లో భాగంగా భోజనశాల నిర్మాణానికి ఎస్ఎంసీ ఛైర్మన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. తొలి విడతగా రూ.66 లక్షలు మంజూరయ్యాయని, ఇంకా రూ.54 లక్షలను గ్రామ పంచాయతీ తీర్మానం అనంతరం త్వరలోనే ప్రారంభం అవుతాయని తెలియజేశారు. హెచ్ఎం ఉండేటి ఆనంద్‌కుమార్, సయ్యద్ రసూల్, ఎస్ఎంసీ సభ్యులు షబ్బీర్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు, గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన ఉమ్మడి జిల్లా మున్నూరుకాపు నాయకులు

*కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కమిటీ మెంబర్ కొత్త సీతారాములు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు లక్కినేని సురేందర్‌రావు, కృష్ణప్రసాద్, నూకల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మనోహర్ నాయుడు, బద్ది కిషోర్, సపటం నర్సింహారావు, లోగాని మురళి, చంద్రగిరి సత్యనారాయణ, ముత్తినేని సత్యనారాయణ, ముదిగొండ రాకేష్, శిరంశెట్టి వేణు, సత్యల వెంకటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, తోట రాజేష్‌లు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి జిల్లా సమస్యలు విన్నవించి వినతి పత్రాన్ని అందించారు. ఉమ్మడి జిల్లాలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మొన్న జరిగిన పీసీసీ సభ్యుల ఎంపికలో మున్నూరుకాపులకు అన్యాయం జరిగిందని, భవిష్యత్తులో మున్నూరుకాపులకు నామినేటెడ్ పదవులతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న మూడు జనరల్ సీట్లలో ఒక జనరల్ సీట్ మున్నూరు కాపులకు కేటాయించాలని అన్నారు.



# నా కూతురిని నేనే తీసుకెళ్లాను... అదృశ్యం కాలేదు

**- తప్పుడు ప్రచారం మానుకోవాలి**

**- జిల్లా కలెక్టర్‌ను కలుస్తా : తల్లి కుంజా రజిని**

**- హెచ్‌ఎంకు వాట్సాప్ ద్వారా తెలిపిన కుటుంబ సభ్యులు**

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

జిల్లాలోని గుండాల మండలంలోని కాచనపల్లి ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తన కుమార్తె కుంజా నందినిని తానే ఇంటికి తీసుకెళ్లానని, తన కూతురు అదృశ్యం కాలేదని తల్లి కుంజా రజిని వివరణ ఇచ్చారు. ఈ విషయమై తన కుమార్తె అదృశ్యమైందని చెప్తూ కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, తన కుమార్తె అదృశ్యం కాలేదని చెప్పారు. ఆ పాపకు మీ పాఠశాలలో చదవడం ఇష్టం లేదు... నాకు కూడా మీ స్కూల్‌లో చదవించడం ఇష్టం లేదు. ఎందుకంటే మా పాప మీ స్కూల్‌లో ఉంచితే నేను బ్రతకను చనిపోతానని నాతో చెప్పి ఏడుస్తుంది... అందుకే భయపడి నేనే ఇంటికి తీసుకెళ్లాను. అందుకే నేను వచ్చిన సమయంలో హెచ్ఎం లేనందున ఎవరికి చెప్పకుండా అక్కడే ఉన్న వాచ్‌మెన్‌కి చెప్పి తీసుకొచ్చేశాను. ఇప్పుడు



నా బిడ్డ నా దగ్గరే ఉంది. మీరే ఏమీ భయ పడొద్దు.. కొంత మంది ఈ విషయాన్ని చెడుగా ప్రచారం చేస్తున్నారు. త్వరలోనే మేము కలెక్టర్‌ను కలిసి ఈ విషయంలో ఎవరు మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారో వారికి తెలియజేస్తాం. కలెక్టర్ ద్వారా మా పాపను ఎక్కడ స్కూల్‌లో జాయిన్ చేయాలో కలెక్టర్ అనుమతి తీసుకొని చేర్చుతాము. మీకు చెప్పకుండా తీసుకొచ్చినందుకు మమ్మల్ని క్షమించండి అంటూ విద్యార్థిని తల్లి రజిని కాచనపల్లి స్కూల్ హెచ్‌ఎంకు వినతి పత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించారు. అయితే ఈ ఘటనపై ఆళ్లపల్లి ఎస్సై సదరు విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా... తమ వద్దనే విద్యార్థిని ఉందని, తామే తీసుకెళ్లామని, తమ బిడ్డ అదృశ్యం కాలేదని చెప్పారు. అయితే తమ బిడ్డ అదృశ్యమైందని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను మానుకోవాలని తల్లి రజిని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి అసలు విషయాన్ని తెలుపుతానని, ఆయన సూచనల మేరకు తన బిడ్డను చదివించుకుంటానని చెప్పారు. అసలు విషయం తెలిసినా... కావాలనే కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యంవల్లనే విద్యార్థి అదృశ్యం అయిందని ఆరోపిస్తున్నారు. విద్యార్థిని తన తల్లివద్ద సురక్షితంగానే ఉందని, అదృశ్యం కాలేదని చెప్పినా వినిపించుకోవడం లేదు.

**- వాస్తవాలేంటో తెలుసుకోవాలి : క్రాంతి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి**



కాచనపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అదృశ్యం కాలేదు. తన తల్లి తీసుకెళ్లింది. ఈ విషయం తెలిసినా కొంత మంది విద్యార్థి సంఘాల నాయ కులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలేంటో తెలుసుకోవాలి. తల్లిదండ్రులే ప్రథమం. వారి ఇష్టం మేరకే ఎక్కడైనా చదివించుకోవచ్చు. విద్యార్థి సంఘాలు ఇలా చేయడం హేయమైన చర్య. విద్యార్థి సంఘాలు కూడా వాస్తవాలు తెలుసుకోవాలి. ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు.

# పుట్టింటికి వెళ్లొద్దన్నందుకు....కుమార్తెతో తల్లి ఆత్మహత్య

*ములకలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

పుట్టింటికి వెళ్లేందుకు భర్త నిరాకరించడంతో భార్య తన రెండేళ్ల కుమార్తెకు పురుగుమందు తాగించి తానూ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని రాజుపేట కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...రాజుపేట కాలనీకి చెందిన కొయ్యల అనూష(25) తన భర్త





మల్లయ్యను పుట్టింటికి వెళతానని చెప్పడంతో నేను జ్వరం, విరేచనాలతో బాధపడుతుంటే ఈ సమయంలో ఎందుకు పుట్టింటికి అనడంతో మనస్థాపం చెందిన భార్య అనూష తన కుమార్తె నక్షత్రకు పురుగుమందు తాగించి తాను కూడా తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన భర్త మల్లయ్య వారిని ములకలపల్లి పీహెచ్‌సీకి తరలించి ప్రథమచికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం పాల్వంచ తరలిస్తుండగా చికిత్స పొందుతూ మృతిచెందారు.

# సామాజిక తనిఖీల్లో వెలుగుచూస్తున్న అక్రమాలు

**-ఇంకుడుగుంతల నిర్మాణం నుంచి మట్టి పనుల వరకు అన్నింటా చేతివాటమే**

**-లక్షల్లో అవకతవకలు**

**-ఓపెన్‌ఫోరం సాక్షిగా నిగ్గుతేలనున్న నిజానిజాలు**

*ములకలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

మండలంలో జాతీయ ఉపాధిహామీ హామీ పథకం పనుల్లో జరిగిన అక్రమాలు సామాజిక తనిఖీల్లో భాగంగా ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..మండలంలో 20 గ్రామపంచాయతీలు ఉండగా 2019 నుంచి 2022 మార్చి వరకు మహాత్మగాంధీ పథకం కింద రూ.22.40కోట్ల పనులు జరిగాయి. ఈ పనులు జరుగుతున్న క్రమంలో మేట్ల నుంచి టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవో వరకు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో 14వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా సోషల్ ఆడిట్ బృందం 11 గ్రూపులుగా ఏర్పడి 20 గ్రామపంచాయతీల్లో గత వారం రోజులుగా జరిగిన పనులపై తనిఖీలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తోంది. ఈ తనిఖీలను 19తో పూర్తి



చేసుకుని 20న మండల కేంద్రమైన ములకలపల్లిలో జరిగే సామాజిక తనిఖీ(ఓపెన్‌ఫోరం)లో నివేదికలను వెల్లడించాల్సి ఉంది. తనిఖీల్లో భాగంగా క్షేత్రస్థాయికి వెళ్లిన ఆడిట్ బృందాలకు విస్తుగొలిపే నిజానిజాలు వెలుగుచూసినట్లు సమాచారం. ఒక్కో చోట ఇంకుడు గుంతలు నిర్మించకుండానే నిర్మించినట్లు రికార్డుల్లో చూపించి నిధులు కాజేసినట్లు ఆడిట్‌లో తెలింది.మరోచోట మృతిచెందిన వారి పేర్లమీద మస్టర్లు వేసి నిధులు కాజేసినట్లు ఆడిట్ బృందం దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఒక్కో ఇంట్లో 2 నుంచి 3, 4 జాబ్‌కార్డులను సృష్టించి వారిపేరు మీద మస్టర్లు వేసి ఆ నిధులను దారిమళ్లించినట్లు నివేదికలు రూఢీ అయినట్లు సమాచారం. ఒక్క జగన్నాథపురం గ్రామపంచాయతీలోనే 996 పనులకు రూ.3కోట్ల మేర పనులు జరిగాయని, ఇక్కడ 680 ఇంకుడు గుంతలకు గాను కొన్ని మాత్రమే పూర్తిచేయగా సుమారు 110 కంటే ఎక్కువ ఇంకుడుగుంతలు కట్టకుండా కట్టినట్లు రికార్డుల్లో చూపుతూ డబ్బులు కాజేసినట్లు నివేదికలో తేలినట్లు తెలిసింది.స్వంతంగా 38 మంది కట్టుకున్నారు ఆ నిధులు కుడా కత్తేదారుల పేరుతో అధికారులు కాజేసినటున్ల సామాజీక తనిఖీలో వెల్లడైంది. మండలంలో ఆర్టికల్చేర్,బండ్‌ప్లాంటేషన్ మొక్కల పెంపకంలో కూడా భారీగా అక్రమాలు జరిగి లక్ష్యల్లో చేతులు మారినట్లు వినికిడి. ఈ అక్రమాలకు ప్రధాన కారణం పూర్తిస్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడమేనా లేక ఇక్కడ పనిచేస్తున్న ఏపీవో గత పదేళ్లుగా స్థానచలనం లేకుండా ఇక్కడే తిష్ట వేసి ఉండి స్థానిక అధికార, ప్రజాప్రతినిధులు, నాయకులతో సాన్నిహిత్యం ఏర్పరుచుకుని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సోషల్ ఆడిట్ బృందంలో తమ భాగోతాలు బహిర్గతమయ్యే అవకాశం ఉండటంతో స్థానిక అధికార పార్టీకి చెందిన కొందరు అగ్రనాయకులతో కలిసి సోషల్ ఆడిట్‌బృందాన్ని ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే బుధవారం రాత్రి పొద్దుపోయేవరకు మండలస్థాయి అధికారులతో సదరు నాయకులు చర్చలు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.ఏదేమైనా ఆడిట్ బృందం నిర్భయంగా తాము సేకరించిన సమాచారాన్ని 20న జరగనున్న ఓపెన్‌ఫోరంలో వెల్లడిస్తే మండలంలో భారీగా అక్రమాలు వెలుగుచూసే అవకాశం లేకపోలేదు. సోషల్ ఆడిట్ బృందం నిర్భయంగా తాము సేకరించిన సమాచారం నివేదిస్తారా...ప్రలోబాలకు లోబడి నీరుగారుస్తారా అనేది తేలాల్సి ఉంది.

# దళితబంధు షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే



<u>కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u> దళితులను అభివృద్ధి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. అంగరంగ వైభవంగా దళితబంధు షాపులను ఆయన ప్రారంభించారు. మున్సిపాలిటీలోని 30,33, 23,36,35,34,25 వార్డుల్లోని పోస్టాఫీస్, సూర్యోదయ స్కూల్, రాజీవ్ గృహ కల్ప ఎదురుగా, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, రైతుబజార్, కూలీలైన్‌లోని దళితబంధు షాపులను ప్రారంభించారు. బడుగు బలహీన వర్గాలను బాగు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని అన్నారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు నేరెళ్ల సమైక్య, రావి మమత, శ్రీనివాస్‌రెడ్డి, బీమా శ్రీవల్లి, కాసుల ఉమారాణి, రుక్మాంగదర్ బండారి, సహారా బేగం, కౌన్సిలర్లు ధర్మరాజు, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్, పరమేష్ యాదవ్, సత్యభామ, మోరె రూప, కో ఆప్షన్ మెంబర్లు దూడల బుచ్చయ్య, ఎండీ యాకూబ్‌పాషా, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, డైరెక్టర్ జానీ, గణేష్ టెంపుల్ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## క్యాట్‌లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

<u>పాల్వంచ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u>



పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు గత నెలలో జరిగిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ (కేఏటీ) రాసిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చారు. మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్ష రాసి రెండవ లెవల్‌కు ఎంపికయ్యారు. ప్రిన్సిఆపల్ ఇస్మాయిల్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. సాధారణ పరీక్షలైనా, పోటీ పరీక్షలైనా తమ విద్యార్థులదే విజయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం చేతన్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీఆన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, ప్రైమరీ, పీపీటీ ఇంచార్జులు వర్ధిని, శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో ప్లాస్టిక్ ఫ్రీ, పర్యావరణ పరిరక్షణ

<u>పాల్వంచ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u> పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీజీవీబీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవభారత్ నగరశాఖకు చెందిన ఎస్.సుబ్రహ్మణ్యం, ఆర్‌వో బ్రాంచ్‌కు చెందిన శ్రీలక్ష్మీ, పాల్వంచ బ్రాంచ్‌కి చెందిన మేనేజర్ దిలీప్ శుక్ల, అకౌంటెంట్ చందన, ఫీల్డ్ ఆఫీసర్ డిల్లేశ్వర్‌రావు, క్యాషియర్ సాయితేజలు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటారు. ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, పూర్ణచంద్రరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## తమ భూములను సర్వే చేసి తమకు పట్టాలివ్వాలని వినతి

<u>చంద్రుగొండ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u>



మండలంలోని మద్దుకూరు గ్రామ ఆదివాసీ మహిళలు తాము సాగుచేసుకుంటున్న పోడు భూములను సర్వే చేసి తమ పేరునే పట్టాలు ఇవ్వాలని కోరారు. బుధవారం మండల తహసీల్దార్ రవికుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం ప్లాంటేషన్ పనులు నిర్వహిస్తుండగా అడ్డుకున్నామని, తమ ఆధీనంలోని భూములు ఫారెస్టు సిబ్బంది దౌర్జన్యంగా మమ్మల్ని బయటికి పంపించారని, తమ జీవనాధారం అయిన పోడు భూములు సర్వే నిర్వహించకుండా అటవీ అధికారులు అలసత్వం వహిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాకా మహేష్ దొర, బొర్రా సురేష్, సర్పంచ్ పద్దం వినోద్, ఎంపీటీసీ బొర్రా లలిత, పద్దం మంగమ్మ, సవలం వెంకటరమణ, ఎట్టి వెంకటమ్మ, సున్నం రాములమ్మ, కాకా రమాదేవి పోడెం యర్రమ్మ, పద్దం ముత్తమ్మ, సున్నం సీతారాములు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్ పోటీలు

<u>కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u> డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రకాశం స్టేడియంలో ఈ పోటీలను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, ఆటలు ఆడటం ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్‌రావు, జనరల్ కాప్టెన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సాగర్, మహేష్, వినయ్, అశోక్‌లు పాల్గొన్నారు.



# రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కాశీహుస్సేన్



<u>కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u> కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నికల్లో కొత్తగూడెం త్రీఇంక్లైన్‌కు చెందిన మాజీ అంతర్జాతీయ కరాఏట క్రీడాకారుడు పెద్దపాటి కాశీహుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాశీహుస్సేన్ గత ఏడు సంవత్సరాల క్రితం జిల్లాలో రెజ్లింగ్ అసోసియేసన్‌ను ఏర్పాటు చేసి జిల్లాకు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ ఎన్నో ఏవల మందికి బాల, బాలికలకు యువతీ, యువకులకు అత్యుత్తమ శిక్షణ ఇస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఎన్నో పతకాలు గెలుపొందే విధంగా క్రీడాకారులనుగా తీర్చిదిద్దనందుకు కాశీహుస్సేన్ కృషిని గుర్తించి కమిటీ సభ్యులు సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. కాశీహుస్సేన్ ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్షుడు టి.దామోదర్, ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, నిహారిక, హర్షం వ్యక్తం చేశారు.




## ధన్వంతరి ఫార్మసీ కళాశాలలో వర్క్‌షాప్

<u>సుజాతనగర్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u>



మండలంలోని ధన్వంతరి ఫార్మసీ కళాశాల, ఆర్‌కే ఫార్మ ఆధ్వర్యంలో బుధవారం ఫార్మావర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఫార్ములేషన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ స్టెరాయిల్ అండ్ నాన్ స్టెరాయిల్ డీసీజ్ ఫామ్స్ అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో హెచ్‌వోడీ రవికాంత్, చెన్నారావులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ భాస్కర్, సెక్రటరీ మోహన్‌బాబు, డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ నాగరాజు, ఎంబీఏ ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, సిబ్బంది ప్రకాష్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్వచ్ఛభారత్

<u>పాల్వంచ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u>



పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిప్సిపాల్ చిన్నప్పయ్య ఆధ్వర్యంలో సిబ్బంది కళాశాల ఆవరణలోని చెత్తా చెదారాన్ని తొలగించారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛభారత్‌లో పాల్గొనాలని కోరారు. వీరితో పాటు పాల్వంచ మున్సిపల్, నవభారత్ సిబ్బంది స్వచ్ఛభారత్‌లో పాల్గొని చెత్తను ఏరివేశారు.



## సివిల్ డిపార్ట్‌మెంట్‌లో సహపంక్తి భోజనాలు

<u>కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:</u> సింగరేని కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ 2 ఇంక్లైన్ ఫిల్టర్‌బెడ్‌లో దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని పూజలు చేశారు. సహపంక్తి భోజనాలు ప్రారంభించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, అశోక్, రాజారం, పిట్ కార్యదర్శి శనిగరపు కుమార్, సత్యనారాయణ, మర్రి శ్రీనివాస్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం

**అందుబాటులో లేని అంబులెన్స్**
**అత్యవసర సమయంలో ప్రజలకు తప్పని తిప్పలు**



**కరకగూడెం,ప్రభాతవార్తః**
అత్యవసర సమయంలో నిమిషాల్లో ఘటనా స్థాలంలో ఉండే 108కి ఆపద వచ్చింది. ఇంజన్ మరమ్మతులకు వెళ్లి వారాలు గడుస్తున్నా అందుబాటులోకి రాలేదు. దీంతో మండల ప్రజలకు అంబులెన్స్ సేవలు నిలిచి పోయాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నవారికి పరిస్థితి చెప్పనవసరం లేదు. ప్రమాదం జరిగినప్పుడు 5 నిమిషాల్లోనే ఘటనా స్థాలానికి కుయ్..కుయ్..మంటూ వచ్చే 108 సేవలు అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలకు సమయానికి అందడం లేదు. ప్రమాదం జరిగినప్పుడు పక్క మండలానికి చెందిన 108 వస్తున్నప్పటికీ సమయానికి రావడం లేదని ప్రజలు అంటున్నారు.

**మున్నాళ్ల ముచ్చటే**

రాష్ట్ర ప్రభుత్వం 2019లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండలానికి 108 అంబులెన్స్ను కేటాయించారు.
కరకగూడెం మండలం ఏర్పడ్డాక చాలా కాలానికి 108 వాహనం ఇచ్చారు.అది పాత అంబులెన్స్కావడంతో మొదటి నుంచే రిపేర్లు చేయించడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది.అత్యవర సమయాల్లో అంబులెన్స్ అందుబాటులో ఉంటుందనుకున్న వారి ఆనందం మూన్నాళ్ల ముచ్చటగానే మారింది.

**అత్యవసర సేవలకు అంతరాయం**

అత్యవసర సమయంలో 108 కాల్ సెంటర్కి డయిల్ చేస్తే అంబులెన్స్ వస్తుందని తెలియజేస్నున్నారు.పక్క మండలం పినపాక నుంచి మండల కేంద్రానికి 20 కిలో మీటర్లు,మారుమూల గ్రామలకు 30 కిలో మీటర్లు దూరం ఉండడంతో సమయానికి అంబులేన్స్ చేరుకోలేక పోవడం ఒక్కోసారి వాహనం అందుబాటులో లేక పోయే సరికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారలు ప్రజా ప్రతినిధులు స్పందించి 108 కు వెంటనే మరమ్మత్తులు చేయంచాలని ప్రజలు కోరుతున్నారు..వివరణ కోసం సంభదిత అధికారులకు కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది..

# నందుల రేవుకు.. 'దారి' చూపించరూ..

**-శిథిలావస్థలో దుమ్ముగూడెం నందులరేవు రహదారి**
**-కార్తీకమాసం పూజలకు సరైన మార్గం లేక భక్తులకు అవస్థలు**
**-అలనా పాలనా నోచుకోని నందీశ్వరస్వామి దేవాలయం**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం గ్రామంలోని పవిత్ర గోదావరి నదీతీరం వద్ద ఎంతో ప్రసిద్ధిగాంచిన నందీశ్వర స్వామి వారి దేవాలయం ఆలనా పాలనా కరువై శిథిలావస్థకు చేరుకుంది. ఎంతో ఘనచరిత్ర కలిగిన దుమ్ముగూడెం గ్రామానికి చెందిన పూర్వీకులు శ్రీసీతాఆత్మారాముని దేవాలయం నుండి గోదావరి రేవుకు వెళ్ళే ప్రాంతం గోదావరి ఒడ్డున నందీశ్వర ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుండి ఆ గోదావరి రేవుకు నందులరేవుగా నామకరణం చేసి నందీశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించేవారు. కాలక్రమేణా దుమ్ముగూడెం గ్రామం గత వైభవాన్ని కోల్పోవడంతో నందీశ్వర ఆలయానికి ఆలపా పాలనా కరువై శిథిలావస్థకు చేరుకుంది. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు నందుల రేవు ద్వారా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అక్కడ ఉన్న నందీశ్వరదేవాలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహిస్తుంటారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ నందులరేవుకు వెళ్ళేమార్గం శిథిలావస్థకు చేరి పిచ్చిమొక్కలు, రహదారి బురదమయం, గోదావరి మెట్లు శిథిలావస్థకు చేరుకోవడం, నందీశ్వర ఆలయానికి



చేరుకోవడానికి వెళ్ళే గోదావరి ఘట్టు మార్గం అతిప్రమాదకరంగా తయారయ్యాయి. ఆ మార్గంలో వెళ్ళాలంటే మహిళా భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్తీకమాసంలో తెల్లవారుజామును సుమారు 2,3 గంటల సమయంలో గోదావరిలోని పుణ్యస్నానాలను ఆచరించి ఈ నందీశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించేందుకు నందులరేవుకు వెళ్ళే రహదారిని శుభ్రపరచాలని, గోదావరి గట్టు నయిడి నందీశ్వర ఆలయం నుండి దిగే మార్గంలో మెట్ల మార్గాన్ని నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. అలాగే నందులరేవుకు వెళ్ళే మార్గంలో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహించేందుకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు. ఎంతో చరిత్ర గలిగిన నందీశ్వర దేవాలయంపై ఉన్న రేకుల షెట్టు కూడా ఇటీవల వచ్చిన గాలిదుమారానికి కింద పడిపోయింది. గతంలో గ్రామస్తులు, భక్తులు ఈ దేవాలయం యొక్క ఆలనా, పాలనా చూసుకునేవారు. గత కొంతకాలంగా నందీశ్వర ఆలయం, ఆలయానికి వెళ్ళే మార్గం శిథిలావస్థకు చేరుకుంది. గతంలో నిర్వహించిన గోదావరి పుష్కరాలకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ నందీశ్వర ఆలయంకు వెళ్ళే మార్గంలో పుష్కర ఘాట్ల నిర్మాణానికి గోదావరి గట్టుకు మొట్ల మార్గాన్ని నిర్మించారు. ఆ నిర్మాణాలు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో మెట్లు పడిగిపోయి రాత్రి సమయంలో గోదావరి స్నానాలకు వెళ్ళే భక్తులు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు కానీ, భక్తులు కానీ, దేవాదాయ శాఖ అధికారులు కానీ స్పందించి గోదావరి పుణ్యస్నానాలకు వెళ్ళే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నందులరేవు మార్గాన్ని నిర్మించాలని, మెట్ల మార్గాన్ని కూడా పునఃరుద్ధరించాలని పలువురు భక్తులు కోరుకుంటున్నారు.







# పట్టణాల అభివృద్ధే అజెండా

**- రూ.28 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**
పట్టణాలు అభివృద్ధి చేయడమే తన అజెండా అని, ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 30,33,23 వార్డుల్లో సుమారు రూ.28 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ముఇన్సపల్ కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ నవీన్కుమార్, టీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన డీఈవో

**జూలూరుపాడు, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**



మండలంలోని దండు మిట్టతండా, పడమటి నర్సాపురం కాలనీ ప్రాథమిక పాఠశాల, కొమ్ముగూడెం పాఠశాలలను తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం డీఈవో సోమ శేఖరశర్మ ఆకస్మికంగా సంద ర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాన్ని, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. దండుమిట్టతండా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. పడమటి నర్సాపురం కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను పరిశీలించిన ఆయన విద్యార్థుల నైపుణ్యాన్ని, విద్యా ప్రమాణాలను మెరుగూర్చలేదని హెచ్ఎం శంకర్రావుపై అసహనం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసు జారీ చేశారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేనియెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొమ్ముగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం సరిగా లేదని ఇంచార్జి హెచ్ఎంను మందలించారు.

# వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండి సకాలంలో వైద్యచికిత్సలు చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన ఆదివాసీ గ్రామాల్లోని పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సకాలంలో పిహెచ్సికి వచ్చి ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం చేస్తే ఎటువంటి రోగాలు దరిచేరవని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పోట్రూ సంబంధిత వైద్య అధికారులకు సూచించారు. బుధవారం తన చాంబర్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏరియా హాస్పిటల్లోని గాని పల్లె ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా వచ్చే గిరిజనులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి దానికి సంబంధించిన మందులు అందజేయాలని అలాగే ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, కానీ డాక్టర్లు కానీ సరిగా పనిచేయడం లేదని నా దృష్టికి వచ్చిందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారికి కేటాయించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సబ్ సెంటర్లో పని చేయాలని ఆయన అన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్లో ఏమైనా మరమ్మతులు ఉంటే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసి అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలని, ఏది కావాలంటే అది చేయించకూడదని ఆయన సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి దయానంద స్వామి, ఏరియా హాస్పిటల్ పర్యవేక్షకుడు రామకృష్ణ, సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీ నగర్‌లో న్యూట్రిషన్ ఫెస్ట్

## వేడుకను ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి మాలతి

ఖమ్మం (విద్యావిభాగం), అక్టోబర్ 19, ప్రభాతవార్త ః

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో న్యూట్రిషన్ ఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా డిఎంహెచ్‌వో డాక్టర్ బి మాలతి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ న్యూట్రిషన్ ఫెస్ట్‌కు రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు న్యూట్రిషన్స్ ప్రాముఖ్యతను తెలియజేయటం గొప్ప విషయమన్నారు. ప్రకృతిలో సహజంగా లభించే పండ్లతో పాటు కూరగాయలు, ఆకుకూరలు, మాంసాహారాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ ఇమ్యూనిటీ పవర్ పెంచుకోవాలని తెలిపారు. మనం తినే ఆహారంలో ప్రతిరోజు విటమిన్-సి ఫుడ్ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న



రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ మేనేజిమెంట్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ విద్యార్థిని, విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.... విద్యార్థి దశలోనే సమతుల్య ఆహారం పట్ల అవగాహన అవసరమంటూ విద్యార్థులు ఆట, పాట, చదువులలో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించడానికి మంచి ఆహారం తీసుకోవాలంటూ జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ సంపూర్ణ పోషకాలతో కూడిన హోమ్‌ఫుడ్‌ను తీసుకొని మంచి ఇమ్యూనిటీ పవర్ కలిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటూ ఆరోగ్యభారత్‌గా భారతదేశాన్ని మలచాలని తెలిపారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విలువలు, ఆరోగ్యం, నూతన అవిష్కరణలకు వేదికగా ఉంటూ చక్కటి ప్రణాళికలతో విద్యార్థులను గొప్పగా తీరినదిద్దుతుందన్నారు. న్యూట్రిషన్ ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ....నేడు పోషకాల లేమితో అనేక మంది వివిధ రోగాల భారిన పడి ఆరోగ్యంగా, ఆర్థికంగా క్షీణించి సతమౌతున్నారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో న్యూట్రిషన్ ఫెస్ట్‌ను నిర్వహించి న్యూట్రిషన్ ఫుడ్ పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సమతుల్య ఆహారం తీసుకునేలా ఈ వేడుక ఉపయోగ పడుతుందని తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## టీయూడబ్ల్యూజే ఐజెయులో భారీ చేరికలు

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:

వివిధ సంఘాల నుండి పలువురు జర్నలిస్టులు విరహత్ అలీ సమక్షంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయు)లో పెద్ద సంఖ్యలో సభ్యులు చేరారు. బుధవారం ఖమ్మంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ సమక్షంలో పలువురు జర్నలిస్టులు సంఘంలో చేరారు. నామ పురుషోత్తం, యలమందయ్య, శ్రీనివాస్ తదితరులతో కలిసి 30 మంది టీయూడబ్ల్యూజే టిజెఎఫ్ సంఘం నుంచి ఐజెయులో చేరారు. అదే విధంగా సూర్య దినపత్రిక నుంచి పగడాల మధు, మేడి రమేష్,వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో 25 మంది జర్నలిస్టులు ఐజెయు నేతల సమక్షంలో సంఘంలో చేరారు. గండారపు రామారావు, చల్లా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 10 మంది జర్నలిస్టులు ఐజెయు నేతల సమక్షంలో సంఘంలో చేరారు. ఈ సందర్భంగా విరహత్ అలీ, రాంనారాయణ మాట్లాడుతూ.. వివిధ సంఘాల నుండి ఐజెయులో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరం కలిసి పోరాడదామన్నారు. ప్రభుత్వ పథకాలైన దళితబంధు సహ వివిధ పథకాలను అర్హులైన వారికి అందించాలనే డిమాండ్‌లతో పోరాట కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమరవాది రవీంద్రశేషు, టీయూడబ్ల్యూజే ఐజెయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర్లు, సంఘం బాధ్యులు నర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, మైసా పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్,నలజాల వెంకట్రావు, చెరుకుపల్లి శ్రీనివాస్, పులువురు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.



## ఏఐసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గేకు శుభాకాంక్షలు

### -కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు వస్తుంది

### -ఖమ్మం నగర అధ్యక్షుడు ఎండి మహ్మద్ జావిద్

రఘునాథపాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ, 137 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జునఖర్గేకు ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ అభినందనలు తెలిపారు. అతిపెద్ద పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైన ఖర్గే సోనియాగాంధీ రాహుల్‌గాంధీ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి అధికారం వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఖర్గే పర్యవేక్షణలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు, ముఖ్యంగా ఖమ్మం నగరంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి వచ్చేంత వరకు విరామం లేకుండా పనిచేస్తామన్నారు. మరోసారి ఏఐసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జునఖర్గేకు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు



ప్రభాతవార్త,ఖమ్మం అక్టోబర్ 19 :

కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కార్మిక హక్కులను అడుగడుగునా హరిస్తున్నాయని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం ఆరోపించారు. బుధవారం ఐఎఫ్ టియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కె.సూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదని, కార్మికులకు భద్రత, భరోసా లేని పరిస్థితులు కల్పిస్తున్నారని వారు విమర్శించారు. మున్సిపల్, కేజీబీవీ, మోడల్ స్కూల్,గ్రామ పంచాయతీ, ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి వై.బాబు, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, పి. రామదాస్,గోను పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద మందు పంపిణీ



వైద్య విభాగం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

నగరంలోని వివిధ ప్రాంతాల రోగులకు దీర్ఘాయువు ఆయుర్వేద కేంద్ర శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణ అమృత ప్రశాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాలుగు రోజుల వయసు నుండి 16 సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు స్వర్ణ అమృత ప్రశాన ఆయుర్వేద మందును తయారు చేయించి పంపిణీ చేస్తున్నారు. గత 7,8 సంవత్సరాల నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని, మన దగ్గర కూడా అందరికి అందించాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, పోలాస్ శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పూర్తి చేయాలి

ఖమ్మం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 426 పాఠశాలల్లో మన ఊరు- మన బడి కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 372 పాఠశాలల్లో ఉపాధి హామీ క్రింద పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గుర్తించిన 63 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు చేపట్టగా, 14 చోట్ల పూర్తయినట్లు, 49 చోట్ల ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. ఇంకనూ 10 పాఠశాలల్లో పనులు ప్రారంభం కానట్లు, వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పనుల పూర్తికి అధికారులు రోజువారీ సమీక్ష చేయాలని, వ్యక్తిగత శ్రద్ధతో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఇఇలు నాగేశం, శ్యామ్‌ప్రసాద్,హేమలత, శ్రీనివాసరావు, చంద్రమౌళి, కృష్ణలాల్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ,డిఇలు తదితరులు పాల్గొన్నారు.




## సీఎంపీఎఫ్ అడిషనల్ కమిషనర్‌ను కలిసిన ఇఫ్టూ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇఫ్టూ నాయకులు బుధవారం సీఎంపీఎఫ్ కొత్తగూడెం అడిషనల్ కమిషనర్ ఎం.కనకమ్మను కలిసి కాంట్రాక్టు కార్మికులకు 2022 మార్చి 31వరకు సీఎంపీఎఫ్ జమ వివరాల పాసుపుస్తకాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఎండీ.రజాక్‌పాషా, ఎస్.రమేష్, గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్‌రావు, ఇఫ్టూ నాయకులు ఆంగోత్ మంగీలాల్, విద్యాసాగర్, రవి, సాయికుమార్, కాంతారావు, శ్రీకాంత్, శ్రావణ్, రాజకొమరయ్య, వినోద్, దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఏరియర్స్ తక్షణమే చెల్లించాలి

### - ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19:*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సెప్టెంబర్ 9వ తేదీ నుంచి 26 వరకు సమ్మెలో పాల్గొనడం జరిగిందని వారికి నోవర్క్ నోపేగా ప్రకటించి పెనాల్టీ రద్దుచేసి వెంటనే ఏరియర్స్ చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్ల కోసం కాంట్రాక్టు కార్మికులు 18రోజులు సమ్మె చేస్తే సింగరేణి సంస్థ యాజమాన్యం వేతనాలు పెంచకపోగా పెనాల్టీ విధిస్తుందన్నారు. బ్రాంచి కార్యదర్శి ఎండీ.గౌస్, బి.కనకరాజు, తిరుపతి పాల్గొన్నారు.

## దానధర్మట్రస్ట్ ఆర్థిక సహాయం

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్19:*

మండలంలోని పాములపల్లి బట్టీలవారిగుంపులో పద్మ అనే మహిళ మృతిచెందడంతో దానధర్మట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షురాలు గంటా రాధ మృతురాలు కుటుంబ సభ్యులకు రూ.3వేలు అంత్యక్రియల కోసం బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. జెట్టి సరోజిని, చిమిడి లక్ష్మి, రమేష్, సత్య నారాయణ, రమాదేవి తదిత రులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సౌకర్యవంతమైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలి

### -సింగరేణి సీఎంపీఎఫ్ పెన్షన్ అదాలత్‌లో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19:*

సింగరేణి సంస్థలో పనిచేసి పదవీవిరమణ పొంది ప్రతినెల పెన్షన్‌కోసం ఎదురుచూసే లబ్ధిదారులకు సౌకర్యవంతమైన సేవలందించడమే సింగరేణి భవిష్యనిధి సిబ్బంది లక్ష్యంగా పనిచేయాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని కమ్యూనిటీహాలు నందు సీఎంపీఎఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిబంధనల ప్రకారం సమయానికి కొన్ని ధృవపత్రాలు అందించలేని కారణంగా విశ్రాంత ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, మానవతా దృక్పథంతో వ్యవహరించి వారికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొత్తగూడెం సీఎంపీఎఫ్ అడిషనల్ కమిషనర్ ఎం.కనకమ్మ మాట్లాడుతూ.. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగుచర్యలు




చేవడతామన్నారు. పెన్షన్‌దారులకు ఏ ఇబ్బంది వచ్చిన తమను ఎ.్లో ౕన్ దా ్వ రా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు రజాక్‌పాషా, ఎస్. రమేష్, డి.వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, మదార్‌సాహెబ్, నరేష్, ఏరియా టీబీజీకేఎస్ నాయ కులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు, కత్తి రాము, బి.కృష్ణ, సీఎంపీఎఫ్ సిబ్బంది సీతారామ్, మురళీకృష్ణ, నరహరి, మధు, సింగరేణి మాజీ కార్మికుల సంక్షేమ సంఘం నాయకులు ఆవుల కనకయ్య, రామ్మూర్తి, కోటయ్య, జనార్ధన్, వీరాస్వామి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు ఉద్దోజు రామాచార్యులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19:*



విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు ఉద్దోజు రామాచార్యులు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ శ్రీఓంశక్తి దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇంటి స్థలాలు లేని పురోహితులకు ప్రభుత్వం స్థలాలు కేటాయించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. దూపదీప నైవేద్యాల పథకం కింద విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులు పనిచేస్తున్న ఆలయాలకు ప్రభుత్వం నిధులు మంజూరుచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం గౌరవసలహాదారులు దయానిధి అక్కినపల్లి వసంతాచార్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి గోవర్ధనాచారి, కోశాధికారి బోయపల్లి రవికుమార్‌చార్యులు, అనంతోజు సత్యనారాయణ చార్యులు, జిల్లోజు రామాచార్యులు, తూమోజు శ్రీనివాసాచార్యులు, ఆయా మండలాలకు చెందిన విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నిక హర్షనీయం

*అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికపట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అశ్వాపురంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడిగా దళితబిడ్డను నియమించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, అపారమైన రాజకీయ అనుభవజ్ఞుడిగా, ఉత్తమ సీనియర్ పార్లమెంటేరియన్‌గా, దివంగతనేత దామోదరం సంజీవయ్య తర్వాత దళితవర్గానికిచెందిన పార్టీ రెండవ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంపట్ల యావత్ బారతదేశ దళిత సమాజం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, నాయకులు బొల్లినేని నరేష్, బచ్చు వెంకటరమణ, మనోజ్ నర్సింహారావు పాల్గొన్నారు.

## భవిష్యనిధిని భద్రపరచుకోవాలి

### - మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19:*




భవిష్యనిధిని భద్రపరచుకోవాలని, తమ భవిష్యనిధి లెక్కలను సింగరేణి ఉద్యోగులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాలు నందు నిర్వహించిన బొగ్గగనుల భవిష్యనిధి త్రైపాక్షిక సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2021-22 సంవత్సరానికి చెందిన ఆడిట్‌షీట్ త్వరగా పూర్తిచేసి సీఎంపీఎఫ్ ఖాతాలు ఉద్యోగులకు తెలపాలన్నారు. అనంతరం 2020-21 సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలను సీఎంపీఎఫ్ అడిషనల్ కమిషనర్ ఎం.కనకమ్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు రజాక్‌పాషా, ఎస్.రమేష్, సింగు శ్రీనివాస్, మదార్‌సాహెబ్, నరేష్, డి.సీతారామ్‌నాయక్, టీబీజీకేఎస్ నాయకులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్య,అభివృద్ధిపనుల పట్ల సమీక్ష

*అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త.*



ఇటీవల జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ మొండి కుంటలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నేపథ్యంలో బుధవారం సర్పంచ మర్రి మల్లారెడ్డి విద్య, విద్యార్థుల క్రమ శిక్షణ, అభవృద్ధి పనులపై ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలగాలని, చదువుపట్ల శ్రద్ధ వహించాలని, చదువు జ్ఞానంతోపాటు సమాజంలో పేరు, ప్రఖ్యాతులను సంపాదించి పెడుతుందని తెలిపారు. పాలకవర్గం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఐటీసీ సహకారంతో నూతన తరగతి గదులను, పంచాయితీ నిధులతో టాయ్‌లెట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. విద్యా వాలంటీర్‌కు 5000రూపాయలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకలక్ష్మి, సిబ్బంది మల్లిక, అనిత, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## మణుగూరు ఓసీలో అన్నదానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీ గనిలో బుధవారం శ్రీవిజయదుర్గ మైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజినీరు ఫిజిరాల్డ్, ఏఎస్‌వో వెంకటరమణ, బి.రవీందర్, బి.రాజేశ్వరరావు, అవినాష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఇంతియాజ్ పాషా, ఆయా యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : దమ్మాలపాటి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు పట్టణంలోని మార్గదర్శిని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తడి, పొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన ఇళ్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరువేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని తెలిపారు. వేరు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను వివరించారు. మున్సిపల్ కమీషనర్ అంకుషావలి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో విద్యార్థి తమ ఇంట్లోనే కొంపోస్ట్ చేసి సామాజిక మాధ్యమం ద్వారా తమకు పంపిస్తే అందులో భాగా చేసిన వారిని ఎంపిక చేసి వారిని కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చీమల సుజాత, మార్గదర్శిని పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, జవాన్లు అంజద్, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత నిర్వహణ




**ఇల్లెందు, ప్రభాతవార్త :** జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛత ప్రోగ్రాం (క్లీన్ ఇండియా) కార్యక్రమాన్ని ఇల్లెందు పట్టణంలో బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ఆదేశాలతో ప్రిన్సిపాల్ శ్రీరంగం రామలింగేశ్వం రావు ఆధ్వర్యంలో 14వ నెంబర్ బస్తీ, జగదాంబసెంటర్, పాత బస్టాండ్, బుగ్గవాగు, కొత్తబస్టాండ్ ఏరియాల్లో ఒకసారి వినియోగించి పారవేసిన ప్లాస్టిక్ కవర్స్, బాటిల్స్ ను ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు వివిధ దుకాణాల నుంచి సేకరించి, షాప్ వారు ప్లాస్టిక్‌ను నివారించాలని, వాడొద్దని కాలుష్యం తగ్గించటానికి అందరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు, యువకులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కృషి చేయాలని కోరారు. అవగాహన కల్పించడాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రచ్చ రామకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తొర్రి జాన్, విలియం ప్రసాద్, అధ్యాపకులు వీరభద్రం, ల్యాబ్ అసిస్టెంట్ భూపాల్, వలంటీర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా వర్క్‌షాప్‌లో భద్రత పక్షోత్సవాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియా వర్క్ షాప్‌లో 53వ వార్షిక భద్రత పక్షోత్సవాలు -2021లను పురస్కరించుకొని తనిఖీ బృందం బుధవారం పర్యటించింఇ. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జీఎం ట్రాన్స్‌పోర్ట్ ఎన్.దామోదర్‌రావు మాట్లాడుతూ భద్రత సూత్రాలను ఎల్లప్పుడు పాటిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. భద్రత పక్షోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. భద్రతపై అవగాహన కలిగిన డిపార్ట్‌మెంటల్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు బహుమతులు అందించారు. తనిఖలో భాగంగా అన్ని విభాగాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్ రావు, డీజీఎం వర్క్‌షాప్ ఎం.నరసింహారావు, తనిఖీ బృందం సభ్యులు ఎస్‌కె కరిముల్లా, ఎ.నటరాజ్ ప్రసా, ఎస్.కృష్ణారావు, జి.ప్రవీణ్ కుమార్, వర్క్‌షాప్ ఇంజనీర్ పి.పవన్‌కుమార్, వీరునాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపాలి



**గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు ఆర్యోగానికి మించిన సంపదలేదని, ప్రతి ఒక్కరు పోషకవిలువలున్న ఆహారం తీసుకొని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. బుధవారం ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆద్వర్యంలో బిపి, షుగర్ రోగులకు ఎన్‌సిడి మందుల కిట్ అందజేసే కార్యక్రమంలో వారు పాల్గొని వేర్వేరు కార్యక్రమంలో ఆయా సెంటర్లలో రోగులకు అందజేశారు. వారు మాట్లాడుతు దీర్ఘకాలిక వ్యాధులున్న రోగులు వైద్యుల సలహా, సూచనల మేరకు క్రమం తప్పక మందులు తీసుకోవాలన్నారు. సమస్యల పట్ల ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరిష్కరించుకోవాలని, సలహ మేరకు క్రమం తప్పక తగిన వ్యాయామం చేయాలని సూచించారు. మందుల కిట్టులలో నెలకు సరిపడ మందులు ఉంటాయని, ప్రతినెల సెంటర్లకు వెళ్ళి మందులు పొందాలని, ప్రజల ఆరోగ్య సంరక్షణే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్ ఇస్మాయిల్‌బేగ్, వార్డు సభ్యులు పల్లెపంగు నాగరాజు, ఏఎన్ఎంలు పద్మ, పార్వతి, సడాలి, ఆశాలు, తదితరులున్నారు.

# మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల నుండి భార్యభర్తల మద్య తగాదాల కారణంగా మనస్థాపానికి గురై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాధ సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన యువకుడు ఏర్పుల మహర్షి(30) 11సంవత్సరాల క్రితం మండల పరిధి వెంకటాపురం గ్రామానికి చెందిన జ్యోతిని కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి కుమార్తె జన్మించింది. సజావుగా సాగిన సంసారం గత కొంతకాలంగా భార్యభర్తలు గొడవలు పడుతుండగా భార్య జ్యోతి తన పుట్టింటికి వెళ్ళిపోయిందని, కొన్ని రోజుల క్రితం భార్యను తీసుకరావడం కోసం అత్తవారింటి వెళ్ళగా అత్తమామ, భార్య, వదిన,లు కలిసి దాఢిచేయగా అవమానంగా భావించి మనస్థాపం చెంది బుధవారం ఇంట్లో ఎవరు లేని సమ యంలో ఫాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి, మృతుడి సహోదరుడు రాహుల్ ఫిర్యాదు మేరకు మృతుడి అత్తమామ, భార్య, వదిన,ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.




## మునుగోడులో ఇల్లెందు నాయకుల ప్రచారం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** మునుగోడు శాసనసభ ఉప ఎన్నికల ప్రచారానికి ఇల్లెందు నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో తనకు కేటాయించిన కొంపల్లి, కల్వకుంట్ల గ్రామ పంచాయతీల్లో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పంచాయతీ ఇన్‌చార్జిగా ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మరథం పడుతున్నారని హరిసింగ్‌నాయక్ తెలిపారు.

## ఉపాధి శిక్షణ తరగతులను పరిశీలించిన సేవా అధ్యక్షురాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో సేవాసమితి ఆధ్వరనంయలో నిర్వహిస్తున్న వివిధ రకాల శిక్షణలను సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి బుధవారం పరిశీలించారు. 24వ ఏరియాలోని కేంద్రంలో శిక్షణ తనిఖీ చేశారు. నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేని సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలను పోషించుకోవాలని, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, స్వయం ఉపాధి కోసం సేవాసమితి అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొని తరగతులకు క్రమం తప్పకుండా హాజరై తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటి పర్సనల్ సాయి స్వరూప్, సేవాసభ్యులు కోమలి, సేవా ట్రైనర్స్ విజయలక్ష్మి, దుర్గా, ఆశా, సంధ్యారాణి, సేవాసమితి శిక్షకులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో కాంగ్రెస్ సంబురాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా భారీ మెజారిటీతో మల్లికార్జునఖర్గె గెలిచారు. ఏబై ఏళ్ల అనుభవం ఉన్న నాయకున్ని జాతీయ అధ్యక్షునిగా ఎన్నిక అవ్వడం పట్ల ఇల్లెందు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు బుధవారం సంబురాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచుకొని ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద సందడి చేశారు. దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిస్తూ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన మల్లికార్జునఖర్గేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ఉపాధ్యక్షుడు సైదుమియా, నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, శంకర్, మసూద్, మహమూద్, ఆర్.జగన్నాథం, తోట వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌రావు, వెంకటనారాయణ, వర్మ, ఈసం లక్ష్మణ్, రామ్‌సింగ్, సర్ధార్ పాల్గొన్నారు.




# పేటలో మాజీ ఎంపి సుడిగాలి పర్యటన





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం అశ్వారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు కుటుంబాలను పరామర్శించారు. అశ్వారావుపేటతో పాటు గుర్రాలచెరువు, మామిళ్ళవారిగూడెం, నారాయణపురం, తిరుమలకుంట, బచ్చువారిగూడెం, ఉసిర్లగూడెం, వినాయకపురం గ్రామాలలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ప్రతీ ఒక్కరికి ఆప్యాయంగా పలకరించి మంచి చెడ్డలను తెలుసుకున్నారు. వినాయకపురం శ్రీ చికలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. నారాయణపురంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి చిన్నంశెట్టి శోభనాద్రికి నివాళి అర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున ఖర్గే విజయం పట్ల హర్షం



అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విజయం పట్ల మండల కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, సున్నం నాగమణిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూసి పాండు, తుమ్మా రాంబాబు, రామకృష్ణ, బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కిసాన్ మోర్చా నాయకులు చిరుకూరి రమేష్, అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి భూక్యా ప్రసాదరావులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం దమ్మపేటలో నాయకులు మండల బిజెపి నాయకులు ప్రత్యేక సమావేశమై సంస్థాగత విషాయలు, మండల కమిటీ వివరాలు విధి నిర్వహణలో చేయవల్సిన కార్యక్రమాలపై చర్చించారు. రానున్న రోజుల్లో నియోజకరవ్గంలో బిజెపి బలోపేతానికి ప్రతీ ఒక్కరూ సైనకుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరు సత్యనారాయణ, చెన్ను రామారావు, మడకం రవి, దారా నాగేశ్వరావు, విశ్వేశ్వరరావు, పాకనాటి లక్ష్మణరావు, గోర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం గ్రామంలో తాతలు, తండ్రుల కాలం నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములకు పట్టాలివ్వాలని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో పైడిగూడెం రైతులతో కలిసి తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలతో వినతిపత్రాన్ని బుధవారం అందించారు. గతంలో ఎన్నో పర్యాయాలు ఐటిడిఏ పీవోకు ధరఖాస్తులు సమర్పించామని, సుమారు 100 సంవత్సరాలుగా 50 గిరిజన కుటుంబాలు ఆ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం గిరిజనరైతులకు న్యాయం చేసి పట్టాలు ఇప్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి సీతారామారావు, సీరపు అప్పలరెడ్డి, కంగాల వెంకటేశ్వర్లు, పాయం కామయ్య, పాయం మారయ్య, రామయ్య, దుర్గయ్య, ప్రసాద్, తిరుపతమ్మ, కాక మహాలక్ష్మి, కమల, ప్రసాద్, పాయం పార్వతి, రాజేష్ పాల్గొన్నారు.

## ఎంపిటిసి వేముల భారతికి గ్రేస్ లేడీస్ గ్లోబల్ అకాడమీ డాక్టరేట్ అవార్డు




అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అశ్వారావుపేట1 ఎంపిటిసి వేముల భారతికి గ్రేస్ లేడీస్ ఇంటర్నేషనల్ గ్లోబల్ అకాడమీ యూనివర్శిటీ నుండి గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. కరోనా కష్టకాలంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతూ, దిశ స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షురాలిగా మహిళలపై జరుగుతున్న దాడులను ప్రశ్నిస్తూ, ప్రతీ మహిళ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంలో తన సేవా కార్యక్రమాలను కనబర్చిన నేపథ్యంలో హైద్రాబాద్ యూనివర్శిటీ నిర్వాహకులు హెచ్‌సిఆర్ బృందం భారతి పేరును ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్లోబల్ యూనివర్శిటీ గ్రేస్ డాక్టరేట్ పట్టా పొందిన తొలి మహిళగా భారతి నిలిచారు. ఈ పురస్కారం త్వరలో బెంగుళూరులో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారంకు ఎంపిక కావడం పట్ల పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక



దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పలు కుటుంబాల వారు బుధవారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామం అయిన తాటిసుబ్బన్నగూడెంలో జరిగిన ఈకార్యక్రమంలో దమ్మపేట నుండి పంబి ఏసు, ప్రభుదాస్, దండా లక్ష్మణ్, కోళ్ళసి అబ్బు, రాజేష్, కుంజా సాయి, దాండా వేణు, బల్లగాని కృష్ణ, సంగల పోలయ్య, చిన్నగొల్లగూడెంకు చెందిన పలువురు, సుధాపల్లికి చెందిన పలువురు పార్టీలో చేరగా వారికి మెచ్చా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన బాగుండటం వల్లే బిఆర్ఎస్ పార్టీలో ఇతర పార్టీలకు చెందిన వారు చేరుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం కష్టపడే ఏకైక నాయకుడు కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, దొడ్డ రమేష్, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, చిన్నంశెట్టి యుగంధర్, పండూరి వీరబాబు, రొయ్యల కుమార్, సాగర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: రైతాంగ సమస్యలపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21న తలపెట్టిన ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు కె పుల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యల పరిష్కారం కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అయినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. వాస్తవంగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇవ్వాలని, పాస్ పుస్తకాల్లో తప్పులు సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తగరం జగన్నాథం, గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు తోకల హరీష్ ఆధ్వర్యంలో సభ్యులకు టాటా ఎఐజి యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ పాలసీని ఉచితంగా చేయించారు. ఈ పాలసీ ద్వారా ఏదైనా ప్రమాదవశాత్తు మరణించిన, పాక్షిక అంగవైకల్యం శాశ్వత అంగవైకల్యం ఏర్పడిన వారికి రూ.10లక్షల రూపాయలు నామినీకి వచ్చే విధంగా చేయించడం జరిగింది.

## జెడ్పీటిసి కుటుంబాన్ని పరామర్శించిన కనకయ్య



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అశ్వారావుపేట జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య బుధవారం పరామర్శించారు. వరలక్ష్మి మామగారు చిన్నంశెట్టి శోభనాద్రి ఇటీవల మరణించగా మండలంలోని నారాయణపురంలోని వారి స్వగృహానికి వెళ్ళిన కోరం కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోభనాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలో ప్రభాకర్ అనే వ్యక్తి 28 క్వింటాల రేషన్ (పీడీఎస్) బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు. పట్టుకునన రేషన్‌బియ్యాన్ని సివిల్‌సప్లై అధికారులకు అప్పగించారు.

# పోడు భూముల సర్వేను వేగవంతం చేయాలి

## -పాసు పుస్తకాలను రద్దుచేయండి-కలెక్టర్ ఆదేశం-పోడు సర్వే, మన బడి పనుల పరిశీలన

<u>*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 19*</u>

సింగరేణి మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ విస్తృతంగా పర్యటించారు. పేరుపల్లి పంచాయతీలో జరుగుతున్న పోడు భూముల సర్వే పనులను పరిశీలించారు. పేరుపల్లి పంచాయతీలో 202 మంది పోడు



భూమి పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా ఈనెల 18 నుండి సర్వే ప్రారంభించారు జమాళ్లపల్లి గ్రామ శివారులో జరుగుతున్న పోడు భూముల సర్వేను పరిశీలించారు. సర్వేకు సంబందించి వివరాలను పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. సర్వే జరుగుతున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకుని పలుసూచనలు చేసారు. పోడు రైతులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్‌ను నివృత్తి చేసారు. కొత్త పోడు కొట్టవద్దని, అలా చేస్తే ఆ సర్పంచ్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పంచాయతీకి సంబందించిన సర్వే



మొత్తం నిలుపుదల చేస్తామని అన్నారు. ఒక వ్యక్తికి చెందిన భూమి వేర్వేరు చోట్ల ఉన్నపుడు మొదటసర్వే చేసిన భూమి వివరాలను తెలుసుకుని ఈ వివరాలను వేరే చోట ఉన్న భూమి కలిపి మొత్తంగా లబ్దిదారునికి ఎంత భూమి ఉందో సర్వే యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అదేవిధంగా సర్వే జరుగుతున్న సమయంలో లబ్దిదారులు ఎవరైనా వచ్చి దరఖాస్తులు చేసుకుంటే వాటిని తీసుకోవడంతో పాటు ఆ పోడు భూమిని కూడా సర్వే చేయాలని ఆదేశించారు. పోడు భూములను వేగవంతంగా పూర్తిచేయడంతోపాటు పూర్తిస్తాయి వివరాలను పొందుపర్చాలని సూచించారు.

**పాసుపుస్తకాలను రద్దుచేయండి**

కారేపల్లి పెద్దచెరువు శిఖం భూమి సర్వే ఇటీవల పూర్తిచేసారు. దీనికి సంబందించి చెరువు శిఖంలో భూమి సర్వేలో తేలిన ఆ భూములకు సంబందించి పాసు పుస్తకాలు రద్దుచేయాలని జిల్లా కలెక్టర్ ఎంఆర్ఓ కోటా రవికుమార్‌ను ఆదేశించారు. సర్వే పూర్తిచేసి హద్దులు నిర్ణయించిన అధికారులను సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్ఐలు కుశకుమార్, కిరణ్‌కుమార్, స్రవంతిలను అభినందించారు. సర్వే అనంతరం ఎన్ని ఎకరాలు సేకరించారని తాహాశీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిఖం భూమిలో సాగు



చేస్తున్న పంట పొలాలను తొలగించి మరల సాగుచేయకుండా రక్షణ ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సిద్దార్ధ విక్రమ్‌సింగ్, జడ్పి సిఇఓ అప్పారావు, డిఇఓ యాదయ్య, ట్రైబల్ వెల్‌ఫేర్ ఇఇ తానాజి, డిఇ రాజు, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, గుగులోతు సక్రు, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, ఎఇ మహేందర్, ఎఫ్‌డిఓ ప్రకాశరావు, ఎఫ్ఆర్ఓ రాదిక, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్, కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్

## -అమ్మా ..అన్నం పెట్టు..

<u>*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 19*</u>

సింగరేణి మండల పర్యటనలో బాగంగా పోలంపల్లి పంచాయతీలో గల మోకాళ్ల గుంపు ప్రాధమిక పాఠశాలలో బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి, గౌతమ్ ఆకస్మిక తనిఖి చేసారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు-మన బడి పనులకు సంబందించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులు, ఉపాధ్యాయులు ఎంత మంది అని వివరాలు సేకరించారు. ఒక ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోవడంతో హెచ్ ఎం ధనసరి



సమ్మయ్య, ఎంఇవో జయరాజులను ప్రశి ్నంచారు. విద్యార్ధులకు ముందుగా టాయిలెట్ ఏర్పాటుచేయాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేరుకున్న సమయంలో



విద్యార్ధులు మధ్యాహ్న బోజనం చేస్తున్నారు. అమ్మా..నాకు కూడా అన్నం పెట్టు అని వంట మనిషి ఈసాల కౌసల్యను కలెక్టర్ అడిగారు. భోజనానంతరం ఆమెను అభినందిస్తూ బోజనం బాగుందమ్మా వెళ్లొస్తాను అని తెలపటం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జయరాజు ఎంపిడివో చంద్రశేఖర , విద్యార్ధులు

# సిపిఎస్ వైరా గుట్టబడిని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర విద్యా డైరెక్టర్

<u>*వైరా,అక్టోబర్19,ప్రభాతవార్త:*</u>

తొలిమెట్టు కార్యక్రమాల అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్రస్థాయి విద్యాసంచాలకులు శ్రీనివాసచారి ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఉపాధ్యాయుల తరగతి గది బోధనా సామర్ధ్యాలను పరిశీలనకు సిపిఎస్ వైరా గుట్టబడినని సందర్శించారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా తరగతి గదిలో మార్పు ఎంతవరకు సాధ్యమని పరిశీలించారు. వారి పరిశీలనలో భాగంగా సిపిఎస్ వైరా గుట్టబడి ఉపాధ్యాయులు, విద్యాసంచాలకుడు అంచనా లకు మించి బోధన చేశారు. మండలంలో అత్యధిక విద్యార్ధులు కలిగిన పాఠశాల అయినం దున ఉదయం ప్రార్ధన సమయం నుండి మధ్యాహ్న భోజన నిర్వహణ కార్యక్రమం నుండి సాయంత్రం 4గంటల వరకు అన్ని అకాడమిక్ అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.





తొలిమెట్టు కార్యక్రమం అమలులో భాగంగా సిపిఎస్ వైరా గుట్టబడి లాంటి పాఠశాలలు ఉదాహరణకు ఒక మచ్చుతునక, పాఠశాల ఉపాధ్యాయులను అబినందించి ముున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని వారు కోరారు. పాఠశాలలో ఉపాధ్యా యులను అభినందించి ఇంగ్లీష్ ఉపాధ్యాయులైన రామడుగు శ్రీనివాసచారిని స్టేట్ మానిటరింగ్ పర్యవేక్షణ అధికారి ఘనంగా షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్, మండల నోడల్ అధికారి వీరభద్రరావు, మండల నోడల్ కమిటీ సభ్యులు డి.సత్యనారాయణ, ఎం.చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబత్తిని భాస్కర్‌రావు, జి.గృహలక్ష్మి, బి.పద్మజ, సిహెచ్.విజయ్‌కుమారి, సన్మాన గ్రహీత రామడుగు శ్రీనివాసచారి, అనసూర్య, ఉష, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే విజయం పట్ల పువ్వాళ్ళ హర్షం

**<u>వైరా,అక్టోబర్19,ప్రభాతవార్త:</u>** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులుగా మల్లికార్జున్ ఖర్గే ఘన విజయం సాధించడం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అపార అనుభవం, పరిపాలన దక్షత కలిగిన ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అత్యంత ప్రజాస్వామ్యం ఉంటుందని అనడానికి ఈ ఎన్నికలే నిదర్శనం అని అన్నారు.




## ఎస్సీ జర్నలిస్టులకు దళిత బంధు కల్పించాలి



<u>*వైరా, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని ఎస్సీ జర్నలిస్టులకు వర్తింపచేయాలని టీయూడబ్ల్యూజే (టిజెఎఫ్) దళితబంధు జిల్లా హడాక్ కమిటీ కన్వీనర్ అమరవరపు కోటేశ్వరరావు, కో కన్వీనర్ గుద్దేటి రమేష్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వైరాలో నియోజవకర్గ స్థాయి దళిత జర్నలిస్టుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన దళితబంధు పథకం దళితవర్గాలో వెలుగులు నింపాయని అందులో భాగంగానే మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంల జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నితరం కృషి చేసూత ఉందని ఈ పథకాన్ని తొలిదశలోనే ఎస్సీ జర్నలిస్టులకు అందరికి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రత్యేకమైన చొరవ చూపి ఈ దళితబంధు పథకం జర్నటిస్టులకు అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో దళితబంధు జిల్లా హడాక్ కమిటీ సభ్యులు కొరకొప్పుల రాంబాబు, పప్పుల వేణుగోపాల్, గంటల కుమార్, నియోజకవర్గ బాధ్యులు సూతకాని ప్రేమ్‌చంద్, విజయ్, జి.రవీందర్, కందుల ప్రసాద్, రాయల శ్రీనివాసరావు, బి. నాగేశ్వరరావు, కృష్ణ, శ్రీనివాసరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



<u>*వైరా,అక్టోబర్19,ప్రభాతవార్త:*</u>

వైరా పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 2,3,5,6,8,10,12,14 వార్డుల పరిధిలోని కుటుంబాల వారిని కలిసి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కలిసి చెక్కుల పంపిణీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను 14 చెక్కులకు రూ.2,96,500లు ఎమ్మెల్యే రాములునాయక్ ప్రతి ఇంటికి వెళ్లి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వార్డు కౌన్సిలర్లు మాదినేని సునీత, కర్నాటి నందిని, కన్నెగంటి సునీత, డాక్టర్ కోటయ్య, ఏదునూరి పద్మజ, నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, దార్న రాజశేఖర్, వైరా మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, బాణాల వెంకటేశ్వరరావు, పోలా శ్రీనివాసరావు, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, ఫణితి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు దళిత బందు వర్తింపజేయాలి

**- దళిత జర్నలిస్టులు సంఘటితం కావాలి -టీయుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు తోట కిరణ్**





*సత్తుపల్లి టౌన్), ప్రభాతవార్త :*

దళిత జర్నలిస్టులందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బందు పథకం వర్తింపజేయాలని టీయుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు తోట కిరణ్ బుధవారం పేర్కొన్నారు. జిల్లా అద్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సూచన మేరకు సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన దళిత జర్నలిస్టుల సంఘటిత సమావేశానికి దళిత జర్నలిస్టులు జిల్లా సమన్వయ కమిటీ నాయకడులు హాజరైయ్యారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సహకారంతో దళిత జర్నలిస్టులకు దళిత బందు పథకాన్ని వర్తింపచేసిన విధంగా ప్రణాళిక జరుగుతుందని ఈ మేరకు క్షేత్రస్థాయిలో దళిత జర్నలిస్టు అంతా ఐక్యం కావాలన్నారు. దళిత జర్నలిస్టులు జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ అమరవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ.... టీయుడబ్ల్యుజె (టీజెఎఫన) ఆద్వర్యంలో ఎన్నో జర్నలిస్ట్ సంక్షేమ పథకాలు సాధించు కున్నామని అదే స్పూర్తితో దళిత బంధు పథకాన్ని కూడా సాధించుకు తీరుతామని భరోసా వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు సాధించిన ఘనతతో పాటు, కరోనా బారిన పడిన జర్నలిస్టులను ఆదుకున్న ఘనత కూడా తమ సంఘానికి దక్కిందన్నారు. మండలాల వారీగా ఉన్న దళిత జర్నలిస్టులు ఐఖ్యంగా కదిలివచినచ త్వరలో జరగబోయే జిల్లా దళజత జర్నలిస్టుల మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వినర్ గుద్దేటి రమేష్‌బాబు, సభ్యులు కొరకొప్పుల రాంబాబు, వేణుకుమార్, డివిజన్ నాయకులు రాజేష్‌రెడ్డి, రామిశెట్టి లక్ష్మణరావు, బొల్లిపోగు సురేష్, పురేటి శ్రీనివాసరావు, ఆసోత్ వెంకటేశ్వర్లు, ఈదుల రమేష్, బల్లెం చిరంజీవి, నల్లంటి మోహన్, రామ్‌కి, ఉమ, అశోక్, జ్ఞాన మల్లేశ్వరరావు, కృష్ణ, విష్ణుమూర్తి, అరుణ్, ప్రశాంత్, నరేష్, నాగేశ్వరరావు, జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం పాఠశాలలో వంటగది పార్రంభం



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 19*

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం ప్రాదమిక పాఠశాలలో దొబ్బల పుల్లయ్య-ముత్తమ్మ జ్ఞాపకార్ధం వారి తనయుడు లయన్స్‌క్లబ్ సబ్యులు దొబ్బల శ్రీనివాసరావు సుమారు రూ. 25 వేల విలువతో నిర్మించిన వంటగదిని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు బుధవారం ప్రారంబించారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేయాలని ముఖ్యంగా పాఠశాలలకు ఉపయోగపడితే ప్రాధమిక స్తాయిలలోనే పిల్లలకు సేవాభావం అలవాటు పడుతుందని, తద్వారా పిల్లల్లో సేవా స్పూర్తి నిండుతుందని చెప్పారు. వంటగదిని నిర్మించిన దొబ్బల శ్రీనివాసరావును ఆయన అభినందించారు. ఈ కార్య క్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడి , జోన్ సబ్యులు దారా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పులబాల వెంకటేశ్వర్లు, క్లబ్ సబ్యులు, ప్రాధమిక పాఠశాల హెచ్‌ఎం సరోజిని, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, హన్మంతరావు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 19*

అఖిల భారత యాదవ మహాసభ ప్రచార పోస్టర్‌ను ఆ సంఘ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్స య్య యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రియాదవ్‌లు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 23న ఆదివారం రోజు ఖమ్మంలోని రామకృష్ణ పంక్షన్‌హాల్‌లో అఖిల బారత యాదవ మహాసబ విసృత సమావేశం జరుగుతుందని, జిల్లాలోని యాదవుల సమస్యలపై పూర్తి స్తాయిలో చర్చించనున్నట్లు చెప్పారు. జిలాల్లో గొర్రెల మార్కెట్ యార్డు నిర్మాణం, నగదు బదిలీ పంపిణీ కార్యక్రమం తదితర కార్యక్రమాలపై, గొర్రెల పెంపకందారుల సంఘాల అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలలో పదవులు సాధించిన యాదవ ముఖు ్యలకు సన్మాన కార్యక్రమం నిర్వహస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి సి కృష్ణయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన వెంకటరమణ, పొదిలి సతీష్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, వాకదాని బాబూరావు, కంపసాటి నారాయణ, మాజీ సర్పంచ్ చప్పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు బోద వ్యాధి నిర్మూలన మాత్రలు పంపిణి

*కల్లూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని 31 గ్రామపంచాయితీలలో గల పాఠశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇంటింటికి రెండు సంవత్స రాలు పైబడిన వారికి ప్రతి ఒక్కరికి ఈ నెల 20, 21, 22 తేదీలలో మందు గోలీలు వేయనున్నట్లు వైద్యులు సురేష్, లావణ్యలు తెలిపారు. మండల పరిధిలోని 66 పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో 246 మంది ఆశా, అంగన్‌వాడీ, ఐకెపి సిబ్బందితో పాటు వైద్య సిబ్బంది ఇంటింటికి, పాఠశాలల్లో, అంగన్‌వాడీలలో మూడు రోజులు గోలీలు వేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలో 58 వేల 890 మందికి ఈ మందు గోలీలు వేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొంటున్నారు.

## కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్



*కల్లూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త*

రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ విభాగం పిలుపు మేరకు కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం క్లీన్ ఇండియా (స్వచ్ఛభారత్) కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వస్తువులను, ప్లాస్టిక్ సంచులు, వాటర్ బాటిళ్ళను ఏరి, కళాశాల ఆవరణలో ఉన్న చెత్త మొక్కలను తొలగించారు. కళాశాల బయట ప్రధాన రహదారి చుట్టు ప్రక్కల ఉన్న ప్లాస్టిక్ సంచులను, బాటిళ్ళతో పాటు ఇతర చెత్త వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ షేక్ అతహర్ అలీ, ఏ. తిరుపతిరావు, డి. ప్రమీల, కె. శ్రీనివాసరావు, కె.కిరణ్‌కుమార్, బి. వీరభద్రం, కె. వరలక్ష్మి, జెవిఎల్. ప్రసన్న, జి.జ్యోతి, బి. రాము, ఎస్డీ సన, బి. రమేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పోడుసంరక్షణ సదస్సును జయప్రదం చేయండి

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*

ఈనెల 29న కొత్తగూడలో జరిగే పోడు సంరక్షణ జిల్లా స్థాయి సదస్సు ను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. బుధవారం పోడుసదస్సు ను జయప్రదం చేయాలని కోరుతు మండల పరిధి కోట్యానాయక్ తండా, అంజనాపురం, పోచారం, నగరం, బాలాజీతండా, శేరిపుర ం, గ్రామాలలో విసృతప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీసంపదను కార్పోరేట్ స ంస్థలకు అప్పజెప్పే కుట్రలకు పూనుకుంటుందన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, ఆదివాసీలు, గిరిజనేతరులు యేండ్ల తరబడి పోడును సదును చేసుకొని సాగుచేసుకుంటు కుటుంబాలను పోషించుకుంటున్నారని, హరితాహారం పేరుతో రాష్ట్రప్రభుత్వం భూములను లాక్కోంటుందన్నారు. ఐక్యపోరాటాలతో భూములను రక్షించుకోవాలని, అటవీసంరక్షణ, పోడుభూముల సాధనకోసం జరిగే జిల్లా స్థాయి సదస్సులో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మీ, అనసూయ, బుజ్జి, మంగమ్మ, మంగయ్య, మాంగిని, మంగిలాల్, రమేష్, తదితరులున్నారు.




## సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు



*పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకాసాగర్ పీహెచ్‌సి పరిధిలోని టేకులపల్లి గ్రామంలో చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బుధవారం లోకల్ విలేజ్ లెవెల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నిరోషా మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ప్రబలుతున్న వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఆరు నెలలకు ఒకసారి రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ కూడా రెండు డోస్‌ల వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని, మాస్కు ధరిస్తూ భౌతికదూరం పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ, లంకాసాగర్ పీహెచ్‌సి సిబ్బంది, హెచ్‌ఇఓ శ్రీనివాసరావు, పీహెచ్‌ఎన్ ప్రమీల, హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, ప్రకాష్‌రావు, నిర్మలకుమారి, పొట్టెమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో పాటు సూపర్‌వైజర్ నిరోష, లింక్ వర్కర్ అనిల్‌కుమార్, సుధారాణి, ఎఎన్‌ఎం శాంతమ్మ, నాగమణి, ఆశాలు వెంకటలక్ష్మి, మహాలక్ష్మి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



*కల్లూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలో చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ వారికి అడ్వకసీ మీటింగ్ నిర్వహించారు. సూపర్‌వైజర్ నిరోషా మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ప్రబలుతున్న వాధ్యులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ఆరు నెలలకు ఒకసారి రక్తపరీక్షలు చేయించుకోవాలని, సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ కూడా రెండు డోస్‌ల వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని, మాస్కు ధరిస్తూ, భౌతిక దూరం పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, లింక్ వర్కర్ అనిల్‌కుమార్, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు



*కల్లూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలో ఇద్దరు వ్యక్తులు, చంద్రుపట్లలో ఒకరు, వాత్స్యానాయక్ తండాలో ఒకరు మొత్తం కలిపి నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదుకాగా వారందరినీ తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ ముందు ప్రవేశపెట్టారు. మరోసారి గుడుంబా తయారుచేస్తే 110 సిఆర్‌పిసి సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు. పద్దతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తమ భూములను ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారు

***నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:***

కోనాయిగూడెం గ్రామంలోని తమకు వారసత్వంగా వస్తున్న భూములను అదే గ్రామంకు చెందిన మాజీ ఎంపిటిసి మెంబర్ కొమ్మినేని పుష్పావతి, ఆమె కుమారుడు కొమ్మినేని విజయ్ దౌర్జన్యం చేస్తూ ఆక్రమించు కుంటున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే ధౌర్జన్యం చేస్తున్నారని సదరు భూములకు సంభందించిన బాధితులు, నేలకొండపల్లి గ్రామంకు చెందిన గెల్లా శ్రీనివాసరావు, గెల్లా వెంకటేశ్వరరావు, గెల్లా రామ్మోహన్‌రావు, గెల్లా జనార్ధన్‌రావు, గెల్లా ప్రసాదు, యలమద్ది నాగేశ్వరరావు తీవ్ర



ఆంధోళన వ్యక్తం చేసారు. బుధవారం శ్రీవాసవి భవన్ నందు స్దానిక విలేకరుతో వారు మాట్లాడారు. తమకు వారసత్వంగా వస్తున్న భూములను తమవే అంటూ తల్లీకొడుకు కొమ్మినేని పుష్పావతి, కొమ్మినేని విజయ్ దాడులకు, ధౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారు చెప్పారు. ఇప్పటికే పలువురి భూములను పుష్పావతి, విజయ్‌లు ధౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. తమ భూములకు సంభందించిన అన్ని డాక్యుమెంట్‌లు తమ వద్ద ఉన్నా తమను భూములలోకి రానివ్వకుండా వారిరువురు దౌర్జన్యం చేస్తూ బెదిరిస్తున్నారని భాదితులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భూములను తమకు ఇప్పించి తగిన న్యాయం చెయ్యాలని భాదితులు కోరుతున్నారు. ఈ సమావేశంలో భాదితులు లక్ష్మారెడ్డి, కోనేరు కిశోర్, రాంబాబు, కోటి విజయ, కోటి సైదారెడ్డి, మేకల వెంకటేశ్వరరావు, పిట్టల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి

***నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:***

కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ డిమాండ్ చేసారు. ఉద్యోగాలు ఇచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని ఆయన చెప్పారు. డివైఐఎఫ్ఐ ఆల్‌ఇండియా కమిటి ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు బుధవారం నేలకొండపల్లి మండల డివైఎఫ్ఐ కమిటి ఆధ్వర్యంలో స్దానిక మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా



కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్దల అమ్మకాలను నిల్పివేయాలని, కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పది లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన నిరుద్యోగులు అందరికి ప్రభుత్వం స్దానికంగా పరిశ్రమలు స్దాపించి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన చెప్పారు. దేశంలో ఉన్న మొత్తం ఖాళీ పోస్టుల భర్తీ కోసం నవంబర్ 3వ తేదీన ఛలో డిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.మధు, డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి రత్నకిశోర్, నాయకులు నాగేంద్రకుమార్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

***నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:***

ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించి పర్యటించనున్నందునకాంగ్రెస్, యువజన కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలొని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పిలుపు నిచ్చారు. బుధవారం మండల యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ



దేశ సమగ్రత, సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టారని, ఈ యాత్రకు దేశ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ లీడర్ మల్లు భట్టివి క్రమార్క, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు ఆదేశానుసారం టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో భారత్ జోడో యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, కుక్కల నరేష్, తెలగమళ్ళ నరేష్, పగిడిమర్రి అజయ్, మేకపోతుల సురేష్, సామనబోయిన సాయి నవీన్, చట్టు ఉపక్రాంత్, భూక్య బాలాజీ, వీరబాబు, నందిగామ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పైలేరియా వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

***నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:***

పైలేరియా వ్యాధి (భోద వ్యాధి) నిర్మూలన ప్రతి ఒక్కరి భాధ్యత అని నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు వెల్లడించారు. అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి పైలేరియా వ్యాధి నివారణ మాత్రలను పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్‌కార్యాలయం నందు ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగు పైలేరియా నివారణ కార్యక్రమాల పై టాస్క్‌ఫోర్సు సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ దార ప్రసాదు మాట్లాడుతూ గ్రామాలలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎండిఏ) ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఆయన చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్ళి రెండు సంవత్సరాలు పైబడిన వారందరికి పైలేరియా వ్యాధి నివారణ మాత్రలను మింగించాలని ఆయన చెప్పారు. ఈ ప్రోగ్రామ్‌లో డిఇసి 100 ఎంజి, ఆల్‌బెండజోల్ 400ఎంజి, జెవర్‌మెటిన్ 3ఎంజి మాత్రలను వేయదల్చిన వారి వయస్సు, ఎత్తుల వారీగా చూచి వేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, ఎంఇవో రాములు, పిహెచ్‌సి పిహెచ్‌ఎన్ చావా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి స్రవంతిని గెలిపించుకుందాం

***ఖమ్మంరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:***

మర్రిగూడ మండలం మెట్టి చందాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బూత్ ఇంచార్జ్ మద్ధి శ్రీనివసారెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల ప్రమాద భీమా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉండి కష్టపడిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పాల్వాయి స్రవంతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో మర్రిగూడ మండల క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి జగదీశ్వర్ రావు,సైదులు, నరసింహ, నరేశన, యాదగిరి, నరసింహ, రమేష్, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## హ్యాండ్ వాష్-ఎనిమియాపై సదస్సు



***ముదిగొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త :***

మండలంలోని వెంకటాపురం గ్రామీణాభివృద్ధి శాఖ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆద్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న స్వయం ఉపాధి శిక్షణ కార్యలయం నందు టీస్-యూనిసెప్ జిల్లా అధికారి నేతృత్వంలో హ్యాండ్ వాస్ యొక్క ప్రాముఖ్యత, అంటురోగాల నివారణ, మహి ళల్లో ఎనిమియాకి గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన ఆహారం, వ్యక్తి గత పరిశుభ్రతపై జిల్లా అధికారి నాయిని లక్ష్మణ్‌రావు, సెమినార్ ఇచ్చారు.

## 23న యాదవుల జిల్లా సన్నాహక సమావేశం



***తిరుమలాయపాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :***

అఖిల భారత యాదవ మహాసభ ఆద్వర్యంలో ఈ నెల 23న ఖమ్మం జిల్లాలో జరుగు సన్నాక సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా అద్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆద్వర్యంలో జిల్లా స్దాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 20శాతం జనాభా యాదవులే ఉన్నారని, కాని పాలక ప్రభుత్వాలు యాదవుల ఆర్దిక అభివృద్ధి మీద దృష్టి సారించట్లేదని ఆయన అన్నారు. యాదవులంతా ఐక్యంగా ఉండి మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ నెల 23న ఖమ్మం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో యాదవుల జిల్లా విస్తృతస్దాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోళ్ళ రేణుకలింగయ్య, సర్పంచ్ వీరబోయిన మౌనిక, శ్రీనివాస్, ఉప సర్పంచ్ పచ్చిపాల మాలుసూరు, దుబాకుల పిచ్చయ్య, అనబత్తుల కృష్ణ, సొసైటీ అద్యక్షులు మల్లెబోయిన యాదగిరి, దొడ్డి సాంబయ్య, గుంటి పుల్లయ్య, గొలుసు ఉపేందర్, మేకల సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



***తిరుమలాయపాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :***

అమృత సోషల్ సర్వీసెస్ ఆద్వర్యంలో బుధవారం కొక్కిరేణి గ్రామాలకు చెందిన 30మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అమృత సోషల్ సర్వీసెస్ చైర్మన్ వెల్లంపల్లి రాధిక, రాజేంద్ర ప్రసాద్ ఆద్వర్యంలో ఏఎస్ఐ రాఘవయ్య సమస్త సభ్యులు ఎడ్లపల్లి అరుణ, బుచ్చయ్య చేతుల మీదుగా పేదలకు సరుకులు పంపిణీ చేశారు. సమాజంలో ఎంతో మంది డబ్బులు సంపాధిస్తారు. కానీ సహాయం చేసే గుణం కొంత మందికే ఉంటుందని ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా అమృత సొసైటీ వారు పేదలకు నియోజకవర్గ స్దాయిలో తిరుమలాయపాలెం, కొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాలకు ప్రతి 6నెలలకు ఒకసారి సుమారు 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎడ్లవల్లి అరుణ, బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ కొలిదాల వెంకటేశ్వర్లు, పోలేబోయిన వెంకన్న పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా పోలీసుల పనితీరు భేష్

**-డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి**
**-మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసుగుప్పలో పర్యటించిన డీజీపీ**





కొత్తగూడెం క్రైం/చర్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్పలో నూతనంగా నిర్మితమవుతున్న సీఆర్పీఎఫ్ క్యాంపును బుధవారం సందర్శించారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా హైద్రాబాద్ నుండి పూసుగుప్పకు చేరుకున్న డీజీపీకు జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మావోయిస్టుల కార్యకలాపాలను నియంత్రించేందుకు తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన పూసుగుప్పలో భద్రతా బలగాల కోసం క్యాంపు నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడ నిత్యం విధులు నిర్వర్తిస్తున్న అదికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరలోనే వారి సమస్యలవు పరిష్కరిస్తామని తెలిపారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కదలికలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ వారి కార్యకలాపాలను నిరోదిస్తున్న జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం పూసుగుప్ప నుండి హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లా వెంకటాపురం చేరుకుని అక్కడ పోలీసు స్టేషన్‌లో భద్రాద్రికొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల ఎస్పీలతో పాటు ఇతర పోలీసు అదికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీజీపీతో పాటు అడిషనల్ డీజీ (గ్రేహౌండ్స్) కే.శ్రీనివాసరెడ్డి, నార్త్ జోన్ అడిషనల్ డీజీ వై.నాగిరెడ్డి, ఎస్ఐబీ ఛీఫ్ ప్రభాకర్‌రావులు కూడా ఉన్నారు.

# పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందజేయండి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందజేసేటప్పుడు ఇంజనీరింగ్ అధికారులకు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. పినపాక నియోజకవర్గంలో చేపట్టిన పనుల్లో అందజేసిన అంచనాలకు మించి నిధులు అవసరవమతున్నాయని, పీఆర్ డీఈ చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ ఎస్టిమేషన్లు వేయడమంటే గాలిలో లెక్కలు వేయడం కాదుకదా... పబ్లిక్ మనీ అని, నీది కాదు నాదు కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంచనాలు ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు. అందుకు కారణాలను తెలియజేస్తూ నివేదిక అందజేయాలని ఆదేశించారు. నవంబర్ నెలాఖరు వరకు భద్రాచలం నియోజకవర్గంలో 170 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మానాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేయాలని, వచ్చే నిధులు నిలిపివేతతో పాటు గతంలో ఖర్చు చేసిన నిధులను రికవరీ చేస్తామని అన్నారు. నిర్మాణం పూర్తి అయిన గ్రామ పంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవాలు చేపట్టాలని డీపీవోకు సూచించారు. నవంబర్ నెలాఖరు వరకు అన్ని గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్, మహిళా సంక్షేమాధికారి వరలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, డీఈవో సోమశేఖరశర్మ, పీఆర్, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# విదేశాలకు సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్

**కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా, ఆపరేషన్స్) చంద్రశేఖర్‌రావు బుధవారం నాడు విదేశాలకు బయల్దేరి వెళ్లారు. గ్రీక్ దేశంలో ఈ నెల 20 నుంచి 28వ తేదీ వరకు జరిగే కోల్ కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ పాల్గొననున్నారు. దీంతో డైరెక్టర్ (పా) అదనపు బాధ్యతలను డైరెక్టర్ (ఫైనాన్స్) బలరాంకు అప్పగించారు. అదే విధంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) అదనపు బాధ్యతలను డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. డైరెక్టర్ (పా) చంద్రశేఖర్‌రావు విదేశీ పర్యటన ముగించుకొని వచ్చేంత వరకు ఆయన స్థానంలో ఈ ఇద్దరు డైరెక్టర్లు అదనపు బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

# ఇండ్ల స్థలాల కోసం పోరాడుదాం

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:**



మాట్లాడుతున్న విరహతలి

అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాల సాధన కోసం పోరాడుదాం అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహతలి పిలుపునిచ్చారు బుధవారం ఆ సంఘం ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో సుప్రీంకోర్టులో క్లియరెన్స్ వచ్చినందున అందరికి ఇండ్ల స్థలాలు వచ్చి తీరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మైసా పాపారావు, ప్రధాన కార్యదర్శి ఉషోదయం శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యులు రవీంద్రశేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ ప్రాంత వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

పట్టణంలోని రామాలయ పరిసర ప్రాంత వ్యాపారస్తుల వర్తక సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘంకు అధ్యక్షులుగా వెంకట్, చెంచు, సుబ్బారావు, కార్యదర్శిగా సింగడాల రామకృష్ణ, కోశాధికారిగా సత్యనారాయణను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారావు, రామకృష్ణలు మాట్లాడుతూ.. రామాయ ప్రాంతంగా పారుస్తులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు నెలలో వరదలతో ఈ ప్రాంత వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు వరదలతో ముంపు గురవుతున్న వర్తక సంఘం వ్యాపారస్తులు దేవస్థానం వారు షాపుల కిరాయిలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో వర్తక సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంజా సునీల్, ఖాన్, రాజేష్, ముద్దుకృష్ణ, పత్రి రామకృష్ణ, నరసింహారావు, పీకే రావు తదితరులు పాల్గొన్నారు.



# చేపలకు సంబంధించిన సొసైటీలు గిరిజనులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:**

చేపల సంబంధించిన సొసైటీలు గిరిజనులకు సంబంధించినవి ఉంటే వారికి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత మత్స్య శాఖ అధికారులకు ఆదేశించారు. బుధవారం సాయంత్రం తన ఛాంబర్‌లో మహబూబాబాద్, ఖమ్మం, భద్రాచలం మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఉన్న ట్రైబల్ సొసైటీ గిరిజనులకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని నా ట్రైబల్ ఉంటే వారికి కూడా ఎంతమంది ఉన్నారు. వారి యొక్క వివరాలు సేకరించి వారు కూడా ఉపాధి పొందేలా చేడాలని అలాగే భ్రదాచలం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలో ఉన్న సొసైటీ వివరాలు ప్రత్యేకంగా రిజిస్టర్ నమోదు చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు త్వరితగతిన అందిచాలని అలాగే ఎమ్మెస్ ఎంఈ యూనిట్ ద్వారా ఎంతమంది ఉపాధి పొందుతున్నారు. వారి యొక్క వివరాలు తప్పనిసరిగా అందించాలని గిరిజనులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత మత్స్య శాఖ అధికారుల తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ప్రత్యేక అధికారి అశోక్ ఖమ్మం, ఆంజనేయులు కొత్తగూడెం, వీరన్న మహబూబాబాద్, నాగమణి ములుగు, సంపత్, ఐటీడీఏ డీఎస్ఓ ప్రభాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన స్వచ్ఛ భారత్ క్రీన్ ఇండియా 2.0 కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ చీన్యా మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆరోగ్యానికి హానికరం, ప్లాస్టిక్ విచ్చల విడిగా వాడటం వల్ల ప్లాస్టిక్ సైజర్లలో కూడా క్యాన్సర్‌ను కలుగ చేసే పదార్థాలు ఉన్నాయని తెలియజేశారు. దేశ భవిష్యత్తుకు మంచి కార్యక్రమం అని విద్యార్థులకు తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్‌పిఓజి శ్రీనివాస్, ఆధ్వర్యంలో బూర్గంపహాడ్‌లోని మార్కెట్‌లో మటన్ షాప్ వాళ్లకు, ఎస్బిఐ బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, గ్రంధాలయం రోడ్‌లో ఉన్న ప్లాస్టిక్ సంచులను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోడ్లకు ఇరువైపుల ఉన్న ప్లాస్టిక్ సంచులను, ప్లాస్టిక్ బాటిల్స్‌ను సంచుల్లో భద్రపరిచి, క్లీన్ చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోలీస్ స్టేషన్‌లో ప్లాస్టిక్ బాటిల్స్‌ను శుభ్రపరచడానికి వెళ్ళినప్పుడు ఎస్ఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమణారెడ్డి, కానిస్టేబుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిర్యూలన, సర్క్యులర్ ప్రకారం జూలై,1,2022 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేదించబడ్డాయి అని, విద్యార్థులు తమ వంతుగా తమ ప్రాంతంలోని ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని, ప్లాస్టిక్ నిర్మూలన దేశ అభివృద్ధికి నాంది అని విద్యార్థులకు తెలియజేశారు. ఎస్ఐ రమణ రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ సంచులని సరిగా పారవేయకలేకపోతే డ్రైనేజీ సిస్టంలోనికి వెళ్ళి వాటిని మూసివేయడం, అశుభ్రత వలన వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. ప్లాస్టిక్ నిర్యూలనలో అందరూ పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్లాస్టిక్ సంచులు శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జి.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు సీహెచ్.నాగేశ్వరరావు, ఎన్.సత్యేంద్ర కుమార్, సుమన్ కుమార్, డి.శ్రీనివాస్, ముకుంధం, సాహితీ, నరేష్, జరీనా, శివ, శ్రీనివాస్, టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.